
అఖండ భూమి

సోమవారం 03-11-2025

# నిర్మొగమాటంగా మాట్లాడే స్వభావం వ్యక్తి నూకరాజు







### మాజీ ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్

**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వము ఏదైనా గిరిజనుల సమస్యలపై గల మెత్తే స్వభావం గల వ్యక్తి వారా నూకరాజు అని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఆదివారం మండలంలో చిట్టెం పాడు గ్రామంలో వార నూకరాజు సంస్మరణ సభ కుటుంబ సభ్యులు వైసిపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో వైసిపి పార్టీ సీనియర్ నాయకుడైన వారా నూకరాజు హత్యకు గురి కావడం గిరిజన ప్రాంతానికి వైసిపి పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయి అనడానికి వార నూకరాజు హత్య నిదర్శనమని పేర్కొన్నారు. ఏ సమస్య అయినా నిర్మొగమాటంగా తెలిపే వారిని అన్నారు. వైసిపి పార్టీ కుటుంబమంతా ఏరా నూకరాజు కుటుంబానికి ఎప్పుడు కొండంత అండగా ఉంటామని తెలిపారు. అలాగే నూకరాజు కుటుంబాన్ని త్వరలోనే పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వద్దకు తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. అనంతరం అరకు ఎంపీ గుమ్మ తనుజరాని మాట్లాడుతూ తండ్రి సమానులైన నూకరాజు అభివృద్ధే ధ్యేయంగా పనిచేసేవారని తన వద్దకు ఎప్పుడు ఇచ్చిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరేవారని తెలిపారు. ఆయన కోరిక మేరకు కొయ్యూరు మండలానికి వివిధ పనులకు 25 లక్షలు నిధులు మంజూరు చేస్తున్నట్లు సభలో ప్రకటించారు. అలాగే జిల్లా పరిషత్ చైర్మన్ జల్లెపల్లి సుభద్ర మాట్లాడుతూ వార నూకరాజు స్వగ్రామంలో ఆయన పేరుతో స్మారక మందిరం, లేక పార్కును ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అలాగే పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు అరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడే మనస్తత్వం కమ్యూనిస్టు పార్టీ నుండి మొదలై నీటి వరకు అదే పందాలో సమస్యలపై గలనెత్తే వారిని తెలిపారు. అనంతరం వైసిపి పార్టీ తరపున వారానూకరాజు కుటుంబ సభ్యులకు ఐదు లక్షల రూపాయల చెక్కును మాజీమంత్రి అమర్నాథ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో , నరకం మాజీ ఎంపీ గొడ్డేటి మాధవిమాజీ ఎమ్మెల్యేలు కొట్ట గల్లి భాగ్యలక్ష్మి, పెట్ల ఉమా శంకర్ గణేష్, జడ్పిటిసిలు దొండ కనబాబు, అనురాధ,ఎంపీపీలు బడుగు రమేష్ బాబు, అనూష దేవి, వైసిపి పార్టీ నాయకులు బొడ్డేడ ప్రసాదు, అనకాపల్లి జిల్లా వైసీపీ పార్టీ మహిళా అధ్యక్షురాలు లోచల సుజాత మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు బిడిజన అప్పారావు వైసిపి పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు అభిమానులు అల్లూరి జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ‘శస్త్రచికిత్స లేకుండా సమస్యలకు పరిష్కారం ఇంటర్వెన్షనల్ రేడియాలజీతో కొత్త జీవం”





**హైదరాబాద్, నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** ఇప్పటి వైద్యరంగంలో పెద్ద శస్త్రచికిత్సలు లేకుండానే అనేక రోగాలను నయం చేయడం సాధ్యమవుతోంది. దీనికి ప్రధాన కారణం ఇంటర్వెన్షనల్ రేడియాలజీ.ఇది ఆధునిక వైద్యశాఖల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న శాఖ.ఇంటర్వెన్షనల్ రేడియాలజీలో ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్, సీటీ స్కాన్ లేదా ఎమ్ఆర్ఐ గైడెన్స్ సహాయంతో చిన్న సూదుల ద్వారా శరీరంలోకి ప్రవేశించి చికిత్స చేస్తారు. రోగికి పెద్ద కటింగ్ అవసరం లేకుండా, రక్తనష్టం తక్కువగా, బాధ కూడా చాలా తక్కువగా ఉంటుంది.ఈ విధానంలో చికిత్స చేయగల సమస్యలు:వేరికోజ్ వెయిన్స్,ఫైబ్రాయిడ్స్,మూత్రనాళం బ్లాక్ అవ్వడం,కాలేయ సమస్యలు, ట్యూమర్లు,రక్తస్రావం నియంత్రణ,గర్భధారణ సమస్యల్లో ఫాలోపియన్ ట్యూబ్ రీకానలైజేషన్,ప్రయోజనాలు:శస్త్రచికిత్స అవసరం లేదు,తక్కువ నొప్పి, తక్కువ రక్తనష్టం,రోగి త్వరగా కోలుకోవచ్చు,ఒకే రోజు లేదా ఒకటి రెండు రోజులలోనే డిశ్చార్జ్. ఈ శస్త్ర చికిత్సలు 10 సంవత్సరాల అనుభవం గల ప్రముఖ డాక్టర్ అనూష బింగి హైదరాబాదు టీ ఎక్స్ హాస్పిటల్ ఉప్పల్,కాచిగూడ,బంజారాహిల్స్ శాఖలలో చేసెదరు.డాక్టర్ మాటల్లో:“ఇంటర్వెన్షనల్ రేడియాలజీ భవిష్యత్తు వైద్యానికి నూతన దిశ చూపుతుంది. మేము రోగుల శరీరంలో కేవలం మిల్లీమీటర్ల రంధ్రం ద్వారానే చికిత్స చేస్తాము. దీనివల్ల శస్త్రచికిత్స భయం లేకుండా రోగులు సులభంగా నయం అవుతున్నారు.” మా యొక్క సెల్ నెంబర్స్ 8500123441 9160506566. అన్ని రకముల హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు అనుమతించబడతాయి.

## నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న దగ్గు మల్లి రాణి

### బాపట్ల పార్లమెంట్ అధికారిని దగ్గు మల్లి రాణి



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** కేంద్రంలో తుఫాన్ ప్రభావిత ప్రాంత ప్రజలకు కూటమి ప్రభుత్వం ఉచితంగా నిత్యవసర సరుకులను బాపట్ల పార్లమెంట్ అధికారిని కార్యదర్శి దగ్గు మల్లి రాణి చేతుల మీదగా ఆదివారం బాపట్ల దగ్గు మల్లి వారి పాలెం 30 వ వార్డు లోని రేషన్ దుకాణం 23లో బాధిత కుటుంబాలకు దగ్గరుండి అమె పంపిణీ చేశారు 25 కేజీల బియ్యం పామాయిల్ ప్యాకెట్ కేజీ పంచదార కేజీ బంగాళదుంప బాధితులకు అందజేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కొట్లాట ఒకరు మృతి, మరొక్కరికి గాయాలు.



**జి.మాడుగుల, నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** పి ఎం జన్మన్ ఇల్లు నిర్మించుకోవడానికి స్థలం కోసం గ్రామంలో గొడవ పడ్డారు.మండలంలోని గడుతురు పంచాయతీ బొబ్బం పాడు గ్రామంలో ఇల్లు నిర్మాణం కోసం స్థలం గెమ్మెలి సత్తిబాబు, పాంగీ వర ప్రసాద్ లు ఆదివారం గొడవ పడ్డారు. వరప్రసాద్ దగ్గరలో ఉన్న కర్రతో సత్తిబాబు(59) తలపై కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సత్తిబాబును కాపాడుదామని వెళ్ళిన భార్య నీలమ్మ పైన కూడా తీవ్ర గాయాలు కావడంతో అపస్మారక స్థితికి చేరుకుంది. గాయపడిన నీలమ్మ ను స్థానిక పోలీసులు వైద్యం కోసం పాడేరు ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై మృతుని కుమారుడు గెమ్మెలి సుమంత్ ఇచిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై షణ్ముఖరావు తెలిపారు. ఘటన స్థలానికి సి ఐ శ్రీనివాస్ రావు ఎస్సై షణ్ముఖరావు సిబ్బంది చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముద్దాయి పరారీ లో ఉన్నట్టు ఎస్సై తెలిపారు.

## ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ముండ్ల. నిరీక్షణ బాబు అనారోగ్యంతో మృతి



యర్రగొండపాలెం నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్): యర్రగొండపాలెం మండలం పాత గోళ్ళ విడిపిలో ఆదివారం రోజు ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ముండ్ల. నిరీక్షణ బాబు ఒంగోలు హెడ్ క్వార్టర్ లొ విధులు నిర్వర్తిస్తూ నిన్న అనారోగ్యం కారణం గా ఒంగోలు లో మృతి చెందారు.అంత్యక్రియలు లో భాగంగా వారి స్వగ్రామం అయినా పాత గొల్లవిడిపి నందు పోలీస్ లా0చనాలతో నివాళులు నిర్వహించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రామంలో యర్రగొండపాలెం యస్ ఐ పి. చౌడయ్య సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది.

## ఓం ఫౌండేషన్ ఇండియా వారు గెద్దనాపల్లి వీరయ్య కు ఆర్థిక సహాయం





**రౌతులపూడి నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం,రౌతులపూడి గ్రామానికి చెందిన ఈయన పేరు గెద్దనాపల్లి వీరయ్య ఈయన టైలరింగ్ చేస్తూ ఉండేవాడు ఈయనకి షుగర్ వ్యాధి రావడంతో కాలు ఇన్ఫెక్షన్ అయ్యి పూర్తిగా పాడైపోవడంతో కాలు తొలగించడం జరిగింది ఈ కుటుంబానికి ఏ విధమైన ఆధారం లేకపోవడంతో ఓం ఫౌండేషన్ ఇండియా వారిని సహాయం కోరడం జరిగింది, ఈ రోజు ఈ కుటుంబానికి నిత్యవసర వస్తువులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఓం ఫౌండేషన్ టీం సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఆర్యవైశ్య మినీ కళ్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపనకు నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి ఆర్యవైశ్య సంఘం వారి మినీ కళ్యాణ మండపం శంకుస్థాపనకు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై ఆర్యవైశ్య మినీ కళ్యాణ మండపం కు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య వనభోజనాల్లో పాల్గొని సహబంతి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గండేపల్లి ఆర్యవైశ్యులకు ఏ అవసరం వచ్చినా నేను ముందుంటానని మినీ కళ్యాణ మండపం నిర్మాణానికి ప్రభుత్వ సహకారం కూడా అందిస్తామని నా సహాయ సహకారాలు కూడా అందిస్తారని అన్నారు. స్థలం కేటాయించి, భవన నిర్మాణానికి సహకరిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కి ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోజల్లూరి ప్రదీప్, మామిడిపాక వెంకటరత్నం, వాకచర్ల బాబ్జి, వాకచర్ల నాగేశ్వరరావు, వాకచర్ల గోపి, మాతంశెట్టి రాము, సత్యవరపు బాబి, సత్య వరపు ప్రసాద్, ఎ లమాటి కాశి, రెడ్డి సుబ్బారావు, చాగంటి సత్యనారాయణమూర్తి, వెంపాటి రాజు, మాగంటి బాబి, ఇప్పర్ల బాబి, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులు అందరికి పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ



**ప్రత్తిపాడు నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్‌టీఆర్ భరోసా సామాజిక పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యప్రభ పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే పెన్షన్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ, పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఎవరూ ఆర్థికంగా గానీ, సామాజికంగా గానీ వెనుకబడకూడదు అనే ఆలోచన తో అర్హుడైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### యర్రగొండపాలెం సీఐ కె.అజయ్ కుమార్



**యర్రగొండపాలెం నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని యర్రగొండపాలెం సీఐ కె.అజయ్ కుమార్ అన్నారు. ట్రాఫిక్ నియంత్రణపై జిల్లా ఎస్పీ వి. హర్ష వర్ధన్ రాజు ఆదేశాల మేరకు పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో తోపుడు బండ్లు, చిరు వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారికి ఇరువైపులా రోడ్డు మార్జిన్కు అవతల వైపే ఉండి వ్యాపారాలు చేసుకోవాలే తప్ప రోడ్డును ఆక్రమించి ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని, అంతేకాకుండా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బ్రిలియంట్ హైస్కూలు లో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు


### బ్రిలియంట్ హైస్కూలు కరస్పాండెంట్ బి.కుల్లాయప్ప



**యర్రగొండపాలెం నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని బ్రిలియంట్ హైస్కూలు కరస్పాండెంట్ బి.కుల్లాయప్ప ఆధ్వర్యంలో శనివారం ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బి.కుల్లాయప్ప (కెపి) మాట్లాడుతూ తెలుగు భాష మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి తెలుగు రాష్ట్రం ఏర్పాటు కోసం ప్రాణాలను తృణప్రాయంగా విడిచిన మహానుభావుణ్ణి స్మరించుకోవడం ,మన కర్తవ్యమని అన్నారు.1956 నవంబర్ 1 వ తేదీన ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనేక ఒడిదుడుకులు,ఇబ్బందులు ఎదుర్కొని నేడు స్థిరమైన అభివృద్ధి దిశగా సాగుతుందని,అందరం కలిసి కట్టుగా ముందుకు సాగుతూ అమరజీవి ఆశయ సాధనకు కృషి చెయ్యాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ హైస్కూలు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## పెళ్లి బంధం షూటింగ్ ప్రారంభం


### బంధం చరిత్ర చెరపని అనుబంధం



**గుంటూరు నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** హైమన్ సుల్తానా మ్యూజికల్ ఎంటర్టైన్మెంట్స్ శ్రీచరణ్ సెన్సేషనల్ మూవీస్ సమర్పిస్తున్న పెళ్లి బంధం ఫ్యామిలీ ఎమోషనల్ ఫోక్ సాంగ్ ఈనెల 5 తారీకున హైదరాబాద్ శ్రీనగర్ కాలనీ శివాలయం లో పూజా కార్యక్రమం ప్రారంభోత్సవం జరుగుతుంది అని డైరెక్టర్ కొరియోగ్రాఫర్ చరణ్ ప్రభాకర్ చిరుగూరి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సాంగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ సన్నీ సాంగ్ లిరిక్స్ రైటర్ శ్రీధర్ (శశి) ప్రధాన పాత్రలో బడుగు కృష్ణ హీరోయిన్ గా విజయవాడకు చెందిన వాడపల్లి అనూష హీరోయిన్ గా నుతన పరిచయం కాబోతుందని హీరో గా ప్రముఖ డైరెక్టర్ నిర్మాత గెటప్ ఆర్టిస్ట్ చరణ్ ప్రభాకర్ చిరుగూరి ప్రధాన పాత్ర పోషిస్తున్నారు అని తెలిపారు నిర్మాతలు గా సిహెచ్ నాగ చరణ్ తేజ్ సిహెచ్ నాగ విక్రం అని ఈనెల 7 నుండి 12వ తారీకు వరకు గుంటూరు బాపట్ల జిల్లాలోని పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరుగుతుందని తెలిపారు పెళ్లి బంధం ఎంత విలువైనదో ఇద్దరు భార్య భర్తల మధ్య చిన్నచిన్న మిస్టర్ మిస్ అండర్స్టాండింగ్ వస్తే సంసారం ఎంత చెల్లా కొల్లా అవుతుందో ఒక ఫ్యామిలీ ఎమోషనల్ తెలిపే ఒక గొప్ప పాట సాంగ్ గా 2026 లో సోషల్ మీడియాలో వేదికగా ట్రెండింగ్ నిలవబోతుంది అని తెలిపారు గతంలో నా దర్శకత్వం లో రిలీజ్ అయిన ఇది నా సెల్ఫీ మూవీని ఆదరించినట్టుగానే ప్రేక్షక దేవుళ్ళు ఈ సాంగును కూడా ఆదరిస్తారు అని ఆశిస్తున్నాను తెలియజేశారుజి

## అయ్యప్ప స్వామి శరణ ఘోషతో ఆలయాలు



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల నియోజకవర్గంలోని ఆలయాలు అయ్యప్ప స్వామి నామ శరణ ఘోషతో దద్దరిల్లిపోతున్నాయి కార్తీక మాసం కావడంతో ఆలయాలను విద్యుత్ దీపాలతో ప్రత్యేక అలంకరించి అందంగా ముస్తాబు చేశారు అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో కుటుంబ సమేతంగా మీకు జాము నుండే ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు అయ్యప్ప స్వాములు భక్తితో పరవశించిపోతున్నారు ఆలయాల చుట్టూ ప్రత్యేక ప్రదక్షిణలు చేస్తున్నారు ఆలయాల్లో పండగ వాతావరణం కనిపిస్తుంది

## శ్రీ జగద్గురు మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 417 వ జయంతి



**యర్రగొండపాలెం నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** శ్రీ జగద్గురు మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 417 వ జయంతి ఉత్సవములు య క్కలి వారి వీధి ఎర్రగొండపాలెం పట్టణంలోఈరోజు ఆదివారం.02-11-2025 వ తేదీ సప్త శ్రీ చంద్రమనేన శ్రీ విశ్వ వసు నామ సంవత్సర కార్తీక శుద్ధ ద్వాదశి రోజున శ్రీ జగద్గురు మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి పవిత్ర సుదినము జరగబోయే భవిష్యత్తు కాలజ్ఞానాన్ని చెప్పిన కలియుగ పురుషుడు ప్రపంచంలో జరిగే విషయాలు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు చెప్పినయని జరుగుతున్నాయి భక్తులందరూ జయంతిఈ పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదములు అన్నదాన కులమత బేధములు లేకుండా కార్యక్రమము ఈ కార్యక్రమంలో ఇమ్మడిశెట్టి రామలక్ష్మ ఆధ్వర్యంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు ముత్తలూరి మల్లికార్జున చారి పూజా కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు జమ్మోజు వెంకటేశ్వర చారి యక్కలి భాగ్య రావు ఆతుకూరి రామయ్య సొసైటీ అధ్యక్షుడు వ్యాపర్తి వీరయ్య చీదెళ్ళ నాగేశ్వరరావు యక్కలి ప్రసాదు బీసీ నాయకులు గజ్జ వెంకటేశ్వర్లు గౌడ్ పుట్టుపోతుల వెంకటేశ్వరరావు రాచర్ల అల్లూరయ్య గొల్ల సుబ్బారావు లింగాలసుబ్బ నారాయణ చారి మాజీ సొసైటీ అధ్యక్షులు గూడా వెంకటరెడ్డి నాన్న నాగేశ్వరరావు జమ్మూజ నాగేశ్వర చారి లింగాల సత్యనారాయణ చారి ముత్తలూరి సత్యనారాయణ చారి అయ్యప్ప స్వామి భక్తు లు మహిళా మండల సంఘ నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు

## ఆధార్ లేని యానాదులు వరద సహాయం అందకఎదురుచూపులు



**చెరుకుపల్లి నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని ఆధార్ లేని యానాదుల కుటుంబాలని ఆదుకోవాలని యానాదుల( గిరిజన) యూత్ ఫెడరేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు చౌటురి రమేష్ జిల్లాలో చాలావరకు యానాదులకు ఆధార్ లేని పరిస్థితి ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చే వరద సహాయం అందక ఎదురుచూస్తున్న వారికి ఆర్థిక సహాయం నిత్యవసర సరుకులు పంపిణీ చేసి ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలియజేశారు

## ముద్రగడ పద్మనాభం ను కలిసిన పళ్ళంరాజు




**ప్రత్తిపాడు నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడిలో ముద్రగడ నివాసంలో మాజీమంత్రి వైసిపి పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం ను మాజీ కేంద్రమంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లిపూడి పళ్ళంరాజు కలిశారు. కాకినాడ పార్లమెంట్ కి ఎంపీగా పల్లంరాజు చేసిన సేవలను ముద్రగడ కొనియాడారు. కొంతసేపు రాజకీయ పరిణామాలపై చర్చించుకున్న అనంతరం పళ్ళం రాజు మాట్లాడుతూ రాజకీయాల్లో నీతి నిజాయితీ గల నాయకుడిగా పేరుపొందిన వ్యక్తి ముద్రగడ పద్మనాభం అన్నారు. గిరిబాబు తో పళ్ళంరాజు మాట్లాడుతూ రాజకీయాల్లో పదవుల కన్నా కుటుంబ గౌరవ మర్యాదలు ముఖ్యమని దానికి అనుగుణంగానే రాజకీయాల్లో నడుచుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని గిరిబాబును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడగిరి బాబు, మల్లిపూడి శ్రీ రామచంద్ర మూర్తి, గౌతు స్వామి తదితరులు పాల్గొన్నారు

## గిరిజన ప్రాంతాలను అభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

### రాష్ట్ర టిడిపి కార్యదర్శి మాజీ జిసిసి చైర్మన్ ఎం వివి ప్రసాద్



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** గిరిజన ప్రాంతాలను అభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దాలని మౌలిక వసతులు కల్పించాలని సంకల్పంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ జిసిసి చైర్మన్ ఎం వి వి ప్రసాద్ అన్నారు. ఆదివారం మండలంలో పి.మాకవరంలో 12 లక్షలతో అంగన్వాడి భవనం, బట్ట పనుకులలో 32 లక్షలతో పంచాయితీ కార్యాలయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఎం వి వి ప్రసాద్ ప్రసంగిస్తూ గిరిజన ప్రాంతాలను అభివృద్ధి పథంలో నడిపించాలని సదుద్దేశంతో మారుమూల గిరిజన ప్రాంతాల్లో సైతం రోడ్లు తాగునీరు పంచాయతీలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ఏర్పడి అనతి కాలంలోనే గిరిజన ప్రాంతంలో అనేక అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయలు నిధులు వెచ్చించడం జరిగిందన్నారు. ఈ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల వల్ల గిరిజన ప్రాంతం ఎంతో అభివృద్ధి సాధించిందని ఆయన అన్నారు. పీ మాకవరం సర్పంచ్ నూకాలమ్మ, బట్ట పనుకుల సర్పంచ్ బాలకృష్ణ. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చంద్రరావు, చింతపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుచ్చరి చిట్టిబాబు, మాజీ మండల అధ్యక్షుడు లోత భీమరాజు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉండా నాగేశ్వరరావు, పోత్తూరు దేముడు, అగ్రహారపు శ్రీనివాసరావు, ఆమూరు రాజబాబు తదితరులు పాల్గొన్నారు

అఖండ భూమి

సోమవారం 03-11-2025

## ఆదివాసి హక్కుల సాధనకై ఉధృత పోరాటం సంకేతం ౹ డిసెంబర్ 15న రంపచోడవరం లో మహాసభ



**రంపచోడవరంనియోజకవర్గం, నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీల హక్కులు, ఉద్యోగాల సాధన కోసం గంగవరం మండల కేంద్రంలో ఆదివాసి హక్కులు%-%ఉద్యోగాల సాధన కమిటీ ఆధ్వర్యంలో ఆవేశభరిత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కమిటీ గౌరవాధ్యక్షులు ఈతపల్లి సిరిమల్లి రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మడి మురళి దొర నాయకత్వం వహించారు. సమావేశంలో మాట్లాడుతూ నాయకులు అన్నారు ౹ ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లోని ప్రభుత్వ ఉద్యోగాలను పూర్తిగా ఆదివాసీలకే కేటాయించాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం దానిని పట్టించుకోకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యమని వ్యాఖ్యానించారు. 1/70 చట్టం, పెసా చట్టం, అటవీ హక్కుల చట్టం, 2013 పోలవరం భూసేకరణ చట్టం వంటి నిబంధనలు సరైన విధంగా అమలుకావడం లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం కలిసి ఆదివాసీల హక్కులను కుంచించేందుకు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో ఉద్యోగాలను ఆదివాసీలకు కేటాయించకుండా వివక్ష చూపడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. డిసెంబర్ 15వ తేదీన రంపచోడవరం లో ఆదివాసి హక్కులు %-% ఉద్యోగాల సాధన బహిరంగ సభను నిర్వహిస్తున్నామని ప్రకటించారు. ఈ సభలో ప్రభుత్వానికి తుది హెచ్చరిక ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అప్పటికల్లా ప్రభుత్వం ఆదివాసీ హక్కులు, నిరుద్యోగ సమస్యలను పరిష్కరించకపోతే, రాబోయే రోజుల్లో ఆదివాసీ సమాజం పెద్దఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం భూసేకరణ పేరుతో రంపచోడవరం డివిజన్ లో జరుగుతున్న అక్రమ భూమి కొనుగోళ్లను తక్షణమే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వమే చట్టాల ఉల్లంఘనకు కారణమవుతోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మద్దేటి అంజిరెడ్డి, కత్రం దాసు కోయ, వెదుళ్ళ లచ్చిరెడ్డి, తెల్లం శేఖర్, తాము సూరిబాబు, వంతు బాలకృష్ణ, పండా కృష్ణమూర్తి దొర, కుంజం తమన్న దొర, మడిగుంట వెంకటేశ్వరరావు, గుమ్మడి లోవ ప్రసాద్, చవలం శశి ప్రీతం, ఈక సుధా కిరణ్, అలాగే ఏ.ఐ.కె.ఎం.ఎస్ ఉపాధ్యక్షులు ఐ.రమణ, బి.అశోక్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలు తెలుసుకుంటేనే హక్కులు సాధ్యం" ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి కుంజా శ్రీను

**రంపచోడవరంనియోజకవర్గం, నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా దేవి పట్నం మండలం ఇందుకూరు%-1, ఆదివాసీలు తమ హక్కులు తెలుసుకొని వాటి కోసం ఏకతాటిపైకి రాకపోతే, భవిష్యత్తులో ఉన్న హక్కులూ కోల్పోయే ప్రమాదం ఉందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను హెచ్చరించారు. ఆయన ఆదివారం నాడు ఇందుకూరు%-%1 ఆర్ అండ్ ఆర్ కాలనీలో నిర్వహించిన "చట్టాలు తెలుసుకోండి %-% హక్కులు సాధించుకోండి" అనే చైతన్య సదస్సులో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ౹ "ప్రతి ఆదివాసీ తనకు సంబంధించిన చట్టాలను తెలుసుకుంటేనే హక్కులు సాధించగలడు. కానీ ఆదివాసీ ఓట్లతో గెలిచిన కొంతమంది ప్రజాప్రతినిధులు ఆ వర్గం సమస్యలను విస్మరించి నాన్ ట్రైబల్స్‌కు తొత్తులుగా మారుతున్నారు. చట్టాలను నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నా, వాటి అమలుపై ఎవ్వరూ దృష్టి పెట్టడం లేదు," అని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు వల్ల నిర్వాసితులుగా మారిన ఆదివాసీ కుటుంబాల దుస్థితి ప్రస్తావిస్తూ ౹ "ఆదివాసీలు తమ భూములను కోల్పోయి బాధల్లో




కూరుకుపోతే, వలస నాన్ ట్రైబల్స్ మాత్రం అడ్డదారుల్లో కోట్లు సంపాదిస్తున్నారు. కానీ నిజమైన పరిహారం, భూమికి భూమి అనే న్యాయం నేటికీ ఆదివాసీలకు అందలేదు," అని ఆయన విమర్శించారు. 1/70 చట్టం అమలులో ప్రభుత్వం, అధికారులు చిత్తశుద్ధి చూపడం లేదని మండిపడ్డ ఆయన, "చట్టాలపై అవగాహన పెంచుకొని, వాటి అమలుకు సంఘటితంగా పోరాటం చేయడం తప్ప మరో మార్గం లేదు," అని స్పష్టం చేశారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ కార్యక్రమాల ద్వారా చట్టాలపై చైతన్యం సృష్టించి, హక్కుల సాధన కోసం ప్రజలు ముందుకు రావాలని కుంజా శ్రీను




పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర, డివిజన్ కోఆర్డినేటర్ పీట ప్రసాద్, ఆదివాసీ నాయకులు యాలగడ్డ నాగేశ్వరరావు, వీరభద్రం రెడ్డి, వెంకన్న రెడ్డి, నాగి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట శ్రీ రామచంద్ర హాస్పటల్‌లో వైద్య నిర్లక్ష్యం రోగి మృతి





**కాకినాడ జిల్లాజగ్గంపేట ప్రతినిధి నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** శ్రీనివాస్ జగ్గంపేట పట్టణంలోని శ్రీ రామచంద్ర హాస్పటల్‌లో మరోసారి వైద్య నిర్లక్ష్యం ప్రాణాన్ని బలి తీసుకుంది. గండేపల్లి మండలం పి.నాయికంపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ ఈ హాస్పటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం. స్థానికుల వివరాల ప్రకారం, వైద్యులు సమయానికి స్పందించకపోవడం, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే రోగి ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, ఈ హాస్పటల్‌లో ఇలాంటి ఘటనలు ఇది మొదటిసారి కాదని, గతంలో కూడా అనేకసార్లు ఇలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వైద్యులు ఎక్కువగా హాస్పటల్‌లో హాజరు కాకుండా, ఇతర ప్రదేశాల నుండి సిబ్బందితోనే చికిత్స చేయిస్తున్నారని ప్రజలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మానవసేవగా ఉండాల్సిన వైద్య రంగం వ్యాపార ధోరణిగా మారిందని విమర్శిస్తున్నారు. ఈ సంఘటనపై అధికారులు వెంటనే దృష్టి సారించి, హాస్పటల్‌పై దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## రాజీ మార్గమే రాజా మార్గం:ఎస్ హెచ్ ఓ శ్రీనివాస్ రావు




**బెల్లంపల్లి నవంబర్ 02(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఈ నెల 15న జరిగే స్పెషల్ లోక్ అదాలత్ కార్యక్రమంలో కక్షీ దారులు ఇరు పార్టీలు రాజీ పడి గొడవ పడిన కేసులు,ఆక్సిడెంట్ కేసులు, చీటింగ్ కేసులు,ల్యాండ్ ట్రెస్పాస్ కేసులు, చిన్న చిన్న పెట్టీ కేసులు,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు,సైబర్ క్రైమ్ కేసులు అలాగే ఇతర కేసులు అన్ని పరిష్కారం చేసుకొని ఈ స్పెషల్ లోక్ అదాలత్ లో కేసులు తీసివేసు కోగలరని పోలీస్ బెల్లంపల్లి 1 టౌన్ ఎస్ హెచ్ ఓ కే.శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపినారు...

## పేదలకు ఇళ్ల స్థలాల కోసం సిపిఐ భూపోరాటం ప్రభుత్వం ఇస్తుందని చూశాం!





### ఇక మేమే ఆక్రమించుకుంటాం

### సిపిఐ శాఖ , ప్రజాసంఘాలు నిర్మాణం చేయడమే ప్రధాన అజెండా

### సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు

**రాజమండ్రి నవంబర్ 2 : అఖండ భూమి:** కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దగ్గరకు వస్తున్న ఆనాడు ప్రధాన ఎన్నికల హామీ పేదలకు పట్టణంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు నెరవేర్చడం లో తీవ్ర వైఫల్యం చెందరాని అదేవిధంగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలు కబ్జాలు గురవుతున్నాయని ఈ నేపథ్యంలో సిపిఐ నేతృత్వంలో పేదల భూముల కోసం భూ పోరాటం నిర్వహిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు తెలిపారు ఆదివారం ఉదయం స్థానిక తాడితోట లో సిపిఐ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ శాఖ సమావేశం శాఖ కార్యదర్శి రెడ్డి రమణ అధ్యక్షతన జరిగింది ముందుగా ఇటీవల మరణించిన మృత వీరులకు సమావేశం రెండు నిమిషాల పాటు నివాళులు అర్పించింది అనంతరం శాఖ కార్యదర్శి భవిష్యత్తు కార్యక్రమాలను ప్రవేశపెట్టారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాటిపాక మధు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రధాన ఎన్నికల హామీ ప్రతి పేదవాడికి ఇళ్లస్థలం మంజూరు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆయన అన్నారు గతంలో సిపిఐ రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు సచివాలయాల్లో కలెక్టరేట్లో ఇచ్చిందని ఇప్పటివరకు దానిపై కార్యరూపం దాల్చలేదని ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు మరోపక్క ప్రభుత్వ భూములను కొంతమంది భూకబ్జాదారులు ఆక్రమించుకుంటున్నారని ఈ క్రమంలో సిపిఐ భూ పోరాటం చేసి పేదలకు మేమే పంపిణీ చేస్తామన్నారు గ్రామ గ్రామాన పార్టీని పటిష్టం చేయాలని శాఖ బలంగా ఉంటేనే పార్టీ బతుకుతుందని ప్రజా సంఘాలు నిర్మాణం వేగం చేయాలని జాతీయ మహాసభ పిలుపునిచ్చిందని మధు అన్నారు ఈ నేపథ్యంలో ప్రతి శాఖ సమావేశాలు రెగ్యులర్ గా జరగాలని మధు కోరారు మున్సిపల్ కార్మికులు 60 సంవత్సరాలు పూర్తయిన వారికి వారు వారి కుటుంబీకులకు ఉద్యోగ అప్కస్ ఉద్యోగాలు ఇవ్వాలని మధు కోరారు ఇంకా ఈ సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి అల్లం వెంకటేశ్వరరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి దుర్గమ్మ నాయకురాలు యూనియన్ నాయకులు బంగారు గిరి గూడుపు గిరి శారద పోలమ్మ అల్లం బాలు తదితరులు ప్రసంగించారు

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేత







**బెల్లంపల్లి నవంబర్ 02(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 31వ వార్డు బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు,ఆదివారం అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగు చేతులమీదుగా ప్రొసీడింగ్ కాపీలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు మామిడి దీపా,బండి సుభద్ర,చిప్ప గణేష్, దేవరకొండ రామ,కీర్తి సుభద్ర,నిషాకవి రాజేశ్వరి,కొరిమిల్ల సారల,రామగిరి కిస్త బాయి,ఎండి. నజీర్ పాషా లకు ప్రొసీడింగ్ కాపీలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,తాజా మాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగు మాట్లాడుతూ...గతంలో ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చినది కాంగ్రెస్ పార్టీనే, ఇప్పుడు కూడా ఇళ్లు ఇస్తున్నది కాంగ్రెస్ పార్టీనే.భవిష్యత్తులో కూడా పేదల మేలు కోసం కృషి చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీనే" అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలు ఇప్పించినందుకు వార్డు ప్రజలు ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు లెంకల శ్రీనివాస్ పట్టణ ఉపాధ్యక్షులు,రంజిత్ కుమార్,లెంకల శ్రావణ్, గెల్లి రమాకాంత్, కాంగ్రెస్ యువ నాయకులు ఎదునూరి శ్యాం బాబు, కీర్తి శ్రీను, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల అభివృద్ధికి కృషి చెయ్యాలి

### -బీజేవైఎం నేత పాంగి మత్స్య కొండ బాబు



**పాడేరు, నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చెయ్యాలని పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, ఇంచార్జి అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజని బీజేవైఎం అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు కోరారు,పాడేరు ఐటీడీఏ కార్యాలయం వద్ద ప్రాజెక్ట్ అధికారిని మర్యాద పూర్వకంగా కలిసి ఆంధ్ర వనవాసికళ్యాణ్ ఆశ్రమం ప్రచురించిన గిరిజనులే తొలి స్వాతంత్ర్య సమర యోధులు అనే పుస్తకాన్ని అందజేశారు,అనంతరం అయన మాట్లాడుతూ ఇంచార్జి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పాలన లో గిరిజన గ్రామాల్లో సమస్యలు ఎక్కడివి అక్కడే ఉండిపోయాయాని ప్రాజెక్ట్ అధికారి కి తెలిపారు, ప్రభుత్వం పూర్తి స్థాయి ప్రాజెక్ట్ అధికారి ని నియమించడం తో తమ సమస్యలు పరిస్కారం అవుతాయాని గిరిజనులు విశ్వశిస్తున్నారని పేర్కొన్నారు, కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చి గిరిజన ప్రజల సమగ్ర వికాసానికి కృషి చెయ్యాలని కోరగా ఆమె సానుకూలంగా స్పందించారాని తెలిపారు, ఇటీవల డుంబ్రి గూడ మండలంలో అక్రమ గో రవాణాని ధైర్యంగా అడ్డుకున్న ప్రాజెక్ట్ అధికారి ప్రజల తరుపున అభినందనలు తెలిపామన్నారు.

## చొప్పెల్ల శ్రీ మదన గోపాలస్వామి వారి ఆలయంలో ఘనంగా కోటి దీపోత్సవం.





**ఆలమూరు, నవంబర్ 2(అఖండ భూమి న్యూస్):** కార్తీక మాసం ప్రబోధిని ఏకాదశి శ్రీమహావిష్ణువు అత్యంత ప్రీతికరమైన రోజు. ఈ సందర్భంగా శనివారం చొప్పెల్ల శ్రీ మదన గోపాలస్వామివారి ఆలయంలో కోటి దీపోత్సవం.ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో వేంచేసియున్న రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మదన గోపాల స్వామివారి ఆలయంలో శనివారము కార్తీక శుద్ధ ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటల నుండి స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు చొప్పెల్ల, పరిసర గ్రామ భక్తులు గోత్రనామాలతో విశేషంగా జరిగాయి. అదే రోజు రాత్రి 7:30 గంటల నుండి స్వామివారి ఆలయంలో కార్తీక కోటి దీపోత్సవం మరియు తీర్థ మహోత్సవములు ఆలయ అర్చకులు, కార్యనిర్వాహణ అధికారి, చైర్మన్, పాలక మండలి సభ్యులు మరియు గ్రామస్తుల సహాయ సహకారాలతో అత్యంత వైభవంగా కార్తీక కోటి దీపోత్సవం జరిగింది. ఈ దీపోత్సవంలో గ్రామంలో ఉన్న భక్తులు పరిసర గ్రామ భక్తులు పాల్గొని కార్తీక దీపాలు వెలిగించి భక్తిని చాటుకున్నారు.

## శ్రీరామ తాపీ మేస్త్రి సంఘం నుండి ఆర్థిక సహాయం

### ప్రెసిడెంట్ మల్లయ్య



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామం శ్రీ రామ తాపీ మేస్త్రి సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లయ్య తన సంఘములో గల సభ్యులకు అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలిసి 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ సంఘంలో ఎవరికి ఏ ఇబ్బంది కలిగిన సంఘం తరఫున ఆర్థిక సహాయం చేయబడుతుందని ఆయన అన్నారు

## తుఫాను కారణంగా పడిపోయిన ఇళ్ళను పరిశీలిస్తున్న



**సూర్యచంద్ర అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో తుఫాను కారణంగా కూలిపోయిన ఇళ్ళను పరిశీలించిన నర్సీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ రాజన్న వీర సూర్యచంద్ర ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ నాతవరం మండలంలో గిరిజన గ్రామాలలో దళితవాడలో గల తాటి ఆకులు గల ఇల్లు పెంకుటిల్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని వాటిని ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయడానికి తమ వంతు సహకరిస్తానని ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకువెళ్లి ప్రతి పేదవానికి ఇల్లు మంజూరు అయ్యేవిధంగా తమ వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి జోగిరమేష్ అక్రమ అరెస్టును వైసిపి నేత నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు తీవ్రంగా ఖండించారు




**ప్రత్తిపాడు నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** ఈ రాష్ట్రంలో కుటీర పరిశ్రమలాగా నకిలీమద్యం టిడిపి నాయకుల కనుసన్నలలో ఏరులై పారుతోందని అన్నారు. టిడిపి నాయకుల ఆధ్వర్యంలో జరుగుతున్న నకిలీ మద్యం పై నోరు మెదపని ప్రభుత్వం, బీసీ నేతైన జోగి రమేష్ ను అక్రమంగా అరెస్టు చేయటంపై ధ్వజమెత్తారు. నిన్నటి రోజున శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో ప్రభుత్వం వైఫల్యం, భద్రతా వైఫల్యం వల్ల 9 మంది ప్రాణాలు కోల్పోతే ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ ప్లే చేస్తుందని దీనినిరాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మొన్న కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, మిధున్ రెడ్డి, ఈరోజు బీసీ నేత జోగి రమేష్ అక్రమ అరెస్టుపై ధ్వజమెత్తారు. ఎన్ని అక్రమ అరెస్టు చేసినా భయపడే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు రైతులను, ఆదుకోకుండా పట్టించుకోకుండా మీకు మీరు సన్మానాలు చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. మీరు చేసే అక్రమ పాలనను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే మీరు తగిన మూల్యం చెల్లించుకుంటారని ప్రభుత్వం పై నిప్పుల

## తుఫాను బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న గ్రామ సర్పంచి చెల్లి జ్యోతి రవికుమార్



**చెరుకుపల్లి :నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని కావూరు గ్రామంలో తుఫాను బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న గ్రామ సర్పంచ్ చెల్లి జ్యోతి రవికుమార్ దగ్గరుండి ఆమె పంపిణీ చేశారు 25 కేజీల బియ్యం పామ్ ఆయిల్ ప్యాకెట్, కేజీ పంచదార కేజీ బంగాళదుంప బాధితులకు అందజేశారు ఈ కార్యక్రమంలో వీఆర్వో ఎం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## మొంథా తుఫాన్ ప్రభావానికి ఓ రైతు కన్నీటి ఆవేదన



**పుల్లల చెరువు నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండల పరిధిలోని కాసా శ్రీనివాసరావు అనే రెండు ఎకరాలు మిరప తోట వేశారు ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ ప్రభావనికి మిర్చి తోట నీట మునిగింది. ప్రభుత్వం నష్టపోయిన రైతులను గుర్తించాలంటూ వ్యవసాయ శాఖకి ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ వ్యవసాయ శాఖ వారు ఆ రైతు వైపు కూడాకన్నెత్తి చూడలేదు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి ఆ రైతు గోడును ఆలకించి నష్టపోయిన రైతుకి ప్రభుత్వం ద్వారా అందే నష్టపరిహారాన్ని వ్యవసాయ శాఖ అధికారి ద్వారా అందేలా చూడాలని ఆ రైతు కోరుతున్నారు.

## వర్షంతో నివాసం కూలిన వారికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి....




**యాదగిరిగుట్ట నవంబర్ 2. (అఖండభూమి న్యూస్):** ఇటీవల కురిసిన ఎడతెరిపిలేని వర్షంతో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఐలమ్మ ముత్యాలు ల నివాసం కూలిపోయిందని బిఆర్ఎస్ గ్రామ శాఖ నాయకులు కర్రే చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం నాడు ఆయన పార్టీ నాయకులతో కలిసి ఐలమ్మ ముత్యాలు ల నివాసానికి వెళ్లి, పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐలమ్మ ముత్యాలు దంపతులు నివసించడానికి నివాసం లేకపోవడంతో తన కూతురు దగ్గర నివసిస్తుందని చెప్పారు. ఐలమ్మ నివాసం కూలి దాదాపు మూడు రోజులు గడుస్తున్న సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పరామర్శించి, బాధిత కుటుంబానికి కనీస మనోధైర్యం కల్పించకపోవడం దురదృష్టకరమని అన్నారు. వెంటనే ఐలమ్మకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు వేముల దినేష్ రెడ్డి, విద్యార్థి విభాగం నాయకులు కుంచం నిఖిల్, నాయకులు వేముల రాజిరెడ్డి, ఇండ్ల ప్రసాద్, బరిగే రాజు, ఓరుగంటి శ్రీధర్, మోతే శేఖర్, బాధిత కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## రాజరాజేశ్వరి కాలనీలో ఉచిత మెగా క్యాంప్...షేక్ హమీద్ పటేల్.




**రంగారెడ్డి/శేరిలింగంపల్లి నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** ఉచిత మెగా హెల్త్ కార్యక్రమంలో అతిథిగా కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరినగర్ కాలనీలో, మెడిప్రిక్స్ ఫార్మసీ ఆధ్వర్యంలో హోలీస్టిక్ హాస్పిటల్ సహకారంతో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా హెల్త్ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ హాజరయ్యారు. ఉచిత హెల్త్ క్యాంపు కార్యక్రమం ఏర్పాటు చేసిన టీపిపిసీ స్పోక్ పర్సన్ మైదాం బాలకృష్ణని, మెడిప్రిక్స్ ఫార్మసీ యాజమాన్యన్ని,హోలీస్టిక్ హాస్పిటల్ యాజమాన్యన్ని ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా టీపిపిసీ స్పోక్ పర్సన్ మైదాం బాలకృష్ణ, రాజా రాజేశ్వరి నగర్ కాలనీ అధ్యక్షులు సుద్దపల్లి విజయకృష్ణ, మధు ముదిరాజ్, సంతోష్, రమణ, విశ్వేశ్వర రావు, సతేందర్ సింగ్, అజయ్ సింగ్, కే. శ్రీనివాస్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల న్యాయమైన హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలి

ప్రభుత్వ విప్ బీర్ల పిలుపు....




**ఆలేరు నవంబర్ 2. (అఖండభూమి న్యూస్):** బీసీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు రాజకీయాలకు అతీతంగా సంఘటితంగా ఉద్యమించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. ఆదివారం నాడు హైదరాబాదులోని బంజారాహిల్స్ లో గల కళింగ భవన్ లో బీసీ జేఏసీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్లు ఎవరిచ్చే బిక్ష కాదని, ఇది మన హక్కు అనే నినాదంతో బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్నీ ఉధృతం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు, బిసిల విద్య ఉద్యోగ, రాజకీయ, రిజర్వేషన్లు 42%సాధించడానికి ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. బీసీ రిజర్వేషన్ సాధనకు అన్ని పార్టీలు, అన్ని వర్గాలు ఒక్కటై ఐక్యమత్యంగా ఉండి పోరాటం చేసి బీసీ 42% శాతం రిజర్వేషన్లు సాధించుకునేందుకు సంగటితంగా ముందుకు పోదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాలకు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## గోకుల్ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో కార్తిక మాసం యాదవ వనభోజన మహోత్సవం...




**రంగారెడ్డి నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** కుత్బుల్లాపూర్ గోకుల యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన యాదవ ఆత్మీయ సమ్మేళనంలో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. ఖుత్బుల్లాపూర్ గోకుల యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన యాదవ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా బీసీవై పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ యాదవ కార్తీక మాస వనభోజన మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావడం ఇంత మంది యాదవులను ఒకచోట యాదవ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని గోకుల యాదవ సంఘంను అభినందించారు. ఈ సమయంలో యాదవుల ఐక్యత యాదవ నాయకులు ముందుకొచ్చి బీసీల రాజ్యాధికారాన్ని సాధించుకోవాలన్నారు. బడుగు బలహీన వర్గాల తరపున యాదవ సంఘం నాయకులు యాదవ ప్రజలు కలిసికట్టుగా పనిచేసి రాబోవు ఎన్నికల్లో బీసీ ప్రజానీకానికి సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సినీ ఆర్టిస్ట్ కరాటే కళ్యాణి, సర్పంచ్ ల ఫోరం వ్యవస్థాపకుడు భూమన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందెల కుమార్ యాదవ్, రాజశేఖర్ యాదవ్, రవి యాదవ్,శివకుమార్ యాదవ్.గోకుల యాదవ సంఘం సభ్యులు యాదవ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.గోకుల్ యాదవ్ సంఘం సభ్యులు ఘనంగా కార్తీకమాసం వనభోజనాలు నిర్వహించిన యాదవ సంఘం సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు

## బిఆర్ఎస్ నాయకుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య....





**ఆలేరు నవంబర్ 2. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని బోరబండ డివిజన్లోని గాంధీ నగర్ కు చెందిన బిఆర్ఎస్ నాయకులు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ఆదివారం నాడు నాయకుల నివాసానికి వెళ్లి, పరామర్శించారు. అనంతరం జూబ్లీహిల్స్ నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగంటి సునీత గోపీనాథ్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటికి వెళ్లి, ఓటర్లను కలిసి ఓటు వేయాలని ప్రార్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన కేసీఆర్ పాలన తిరిగి వచ్చేందుకు మాగంటి సునీత గోపీనాథ్ కారు గుర్తుకు ఓటు వేసి, తెలంగాణ అభివృద్ధి కోసం మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# భక్తుల మనోభావాలకు అనుగుణంగా పని చేయాలి

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచన

- ఉమా మార్కండేయస్వామి ఆలయం నూతన కమిటీ వెల్లడి



**రాజమహేంద్రవరం నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** భక్తుల మనోభావాలకు అనుగుణంగా పని చేయాలని ఉమా మార్కండేయ స్వామి ఆలయం నూతన పాలకవర్గానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం పరిధిలో దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న ఆలయాలకు వరుసగా కమిటీలు వేయడం జరుగుతోంది. ఈ కమిటీలో భాగంగా నగరంలో అతి ముఖ్యమైన ప్రాచీన దేవాలయమైన గోదావరి గట్టున ఉన్న శ్రీ ఉమా మార్కండేయస్వామి ఆలయానికి నూతనంగా నియమించబడిన కమిటీని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆదివారం తిలక్ రోడ్డులోని నగర టీడీపీ కార్యాలయంలో నగర టీడీపీ కమిటీ కోశాధికారి శెట్టి జగదీష్‌తో కలిసి వెల్లడిరచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైర్మన్‌గా మదన్ సింగ్ రాజా పురోహిత్, సభ్యులుగా పెండ్యాల నాగేశ్వరరావు, రాజా పురోహిత్ రూప్‌సింగ్, బి రవికుమార్, బ్రింగిమళ్ళ పద్మావతి, శనపతి సత్తిబాబు, గ్రంధి సువర్చల, పుచ్చల లీలావతి, బంగారు దీపిక, గొంగాడ సురేష్, బి గౌతమిలను నియమించినట్టు తెలిపారు. అలాగే ఎక్స్ అఫిషియో సభ్యులుగా నీలకంఠ శర్మను నియమించినట్టు తెలిపారు. ఈ కమిటీ త్వరలోనే అధికారికంగా ప్రమాణస్వీకారం చేయనుందన్నారు. ఉమా మార్కండేయస్వామి ఆలయం ఎంతో ప్రతిష్టాత్మకమైనదన్నారు. పుష్కరాల ఆ ఆలయం సమీప ప్రాంతంలో జరుగుతాయన్నారు. రానున్న పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని, భక్తులకు కావాల్సిన సౌకార్యాలు కల్పిస్తూ సమర్ధవంతంగా పని చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. కూటమి విజయం కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరినీ గుర్తించి పదవులు ఇవ్వడం జరుగుతోందన్నారు. గత వైకాపా పాలనలో అప్పటి పాలకులు ఈ దేవాలయాన్ని భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. క్షమించరాని పాపం చేశారని దుయ్యబట్టారు. వారు చేసిన తప్పిదాన్ని గుర్తించి కూటమి అధికారంలోకి వచ్చిన ఈ 15 నెలల్లోనే సరి చేశామన్న విషయాలను త్వరలోనే చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ బాధిత కుటుంబాలకు ?23.26 లక్షల ఆర్థిక సహాయం పంపిణీ



తూర్పుగోదావరి జిల్లాలో 1,185 కుటుంబాలకు ప్రజా ప్రతినిధులు సమక్షంలో ప్రత్యేక నష్టపరిహారం

అందచేత %-% కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొంథా తుఫాను వల్ల నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ప్రత్యేక ఆర్థిక సహాయంగా రూ.23.26 లక్షల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు సమక్షంలో ఆయా లబ్ధిదారులకు మండల స్థాయిలో ఈ సహాయాన్ని అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

**రాజమహేంద్రవరం డివిజన్‌లో పంపిణీ వివరాలు:** అనపర్తి మండలంలో 166 కుటుంబాలకు ?3.45 లక్షలు, బిక్కవోలు లో 38 కుటుంబాలకు ?74,000, గోకవరం మండలంలో 2 కుటుంబాలకు ?6,000, కడియం మండలంలో 122 కుటుంబాలకు ?2.06 లక్షలు, కోరుకొండ మండలంలో 19 కుటుంబాలకు ?41,000, రాజమహేంద్రవరం అర్బన్ మండలంలో 120 కుటుంబాలకు ?2.67 లక్షలు, రాజమహేంద్రవరం రూరల్ మండలంలో 89 కుటుంబాలకు ?1.55 లక్షలు, రాజానగరం మండలంలో 27 కుటుంబాలకు ?45,000 చొప్పున పంపిణీ జరిగింది.

మొత్తం రాజమహేంద్రవరం డివిజన్‌లో 583 కుటుంబాలకు రూ.11.39 లక్షలు ఆర్థిక సహాయం అందజేశారు.

**కొవ్వూరు డివిజన్‌లో పంపిణీ వివరాలు:** చాగల్లు మండలంలో 19 కుటుంబాలకు ?50,000, దేవరపల్లి మండలంలో 64 కుటుంబాలకు ?1.21 లక్షలు, గోపాలపురం మండలంలో 58 కుటుంబాలకు ?1.15 లక్షలు, కొవ్వూరు మండలంలో 53 కుటుంబాలకు ?1.17 లక్షలు, నల్లజర్ల మండలంలో 65 కుటుంబాలకు ?1.48 లక్షలు, నిడదవోలే మండలంలో 177 కుటుంబాలకు ?3.13 లక్షలు, పెరవలి మండలంలో 85 కుటుంబాలకు ?1.42 లక్షలు, తాళ్లపూడి మండలంలో 31 కుటుంబాలకు ?64,000, ఉండ్రాజవరం మండలంలో 50 కుటుంబాలకు ?1.17 లక్షలు చొప్పున పంపిణీ జరిగింది. మొత్తం కొవ్వూరు డివిజన్‌లో 602 కుటుంబాలకు రూ.11.87 లక్షలు ఆర్థిక సహాయం అందించారు. ఈ విధంగా మొత్తం తూర్పుగోదావరి జిల్లాలో 1,185 కుటుంబాలకు ?23.26 లక్షల "ప్రత్యేక ఆర్థిక సహాయం" రాష్ట్ర ప్రభుత్వం తరపున అందజేయడం జరిగినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.

# సాంప్రదాయబద్ధంగా డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి కార్తీక వన సమారాధన

**రాజమహేంద్రవరం నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** ఆదివారం నాడు బొమ్మూరు నుండి సంపత్ నగరం వెళ్లే దారిలో సంపత్ నగరంలో గల రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్ నందు రాజమహేంద్రి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ టి.కె.విశ్వేశ్వర రెడ్డి ఏర్పాటు చేసిన కార్తీక వనభోజన సమారాదన ముందుగా గణపతి పూజ, గోమాత పూజ, ఆంజనేయ స్వామి పూజ, ఉసిరి చెట్టు దగ్గర పూజలు విశ్వేశ్వర రెడ్డి గారి కుమారుడు స్వరూప్ రెడ్డి, కోడలు తేతలి సత్య సౌందర్య, మనవరాలు మితాక్షి మేగన్ రెడ్డి నిర్వహించి ఈ కార్తీక వనమహోత్సవం ప్రారంభించారు. ఈ వన సమారాధనకి ముఖ్య అతిథులుగా రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, కడప ఎమ్మెల్సీ ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్లు స్టేట్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, డిస్ట్రిక్ట్ సెంట్రల్ బ్యాంక్ మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు, దొండపాటి సత్యంబాబు, రాజమండ్రి రెడ్డీస్ కల్చరల్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, రాష్ట్ర కిసాన్ సెల్ కాకర్ల హరిబాబు, దేశి రెడ్డి బలరాం నాయుడు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యురాలు అరుణ కుమారి, కాంగ్రెస్ నాయకులు మేడవరపు భద్రం దొర, జేటి రామారావు, ప్రచార కమిటీ చైర్మన్ డాక్టర్ వడయార్, వడియారు శ్రీనివాస్, చిన్నం మురళి, శాఖ పుల్లారావు, యాళ్ల వీరభద్రరావు, జిల్లాయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బిల్డర్ బాబి, ఆనంద్ కుమార్, బర్రె సుబ్రహ్మణ్యం, పేపర్ మిల్ విశ్రాంత ఉద్యోగులు వారి కుటుంబాలు, రాజమహేంద్రి మహిళా జూనియర్ డిగ్రీ పీజీ కళాశాలల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, మరియు రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, రాజమహేంద్రవరం పుర ప్రముఖులు, బంధుగణం, మిత్రులు, శ్రేయోభిలాషులు ఈ కార్తీక వన సమారాధనకి విచ్చేసి కార్తీక వనభోజనం స్వీకరించారు. ఈ సందర్భంగా విచ్చేసిన ప్రముఖులు మాట్లాడుతూ కార్తీక మాసంలో సాంప్రదాయపద్ధంగా విశ్వేశ్వర రెడ్డి అల్పాహారం, విందు, టి స్నాక్స్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు, పెద్దలకు ఆటల పోటీలు నిర్వహించి వారికి విశ్వేశ్వర రెడ్డి, రాజమహేంద్ర ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ టివిడి చంద్రశేఖర్, రాజమహేంద్రి జూనియర్ డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.కె.ఎస్. ప్రసాద్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేసినారు.





# పోలీసులతో జర్నలిస్టులు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్



-క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఏసిపి వెంకటేశ్వర రెడ్డి..

-101 పరుగులు చేసి విజేతగా నిలిచిన పోలీస్ జట్టు..

-55 పరుగులు చేసిన జర్నలిస్టుల జట్టు..

-సీఐ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో క్రికెట్ మ్యాచ్..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని జిరాయత్ నగర్ లో గల జావిద్ భాయ్ మినీ స్టేడియంలో సీఐ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులతో జర్నలిస్టులు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆదివారం అహల్లాదకర వాతావరణంలో జరిగింది. ఈ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ కు ముఖ్యఅతిథిగా ఏసిపి వెంకటేశ్వర రెడ్డి హాజరై బ్యాటింగ్ చేసి మ్యాచ్ ను ప్రారంభించారు. పోలీస్ లు, జర్నలిస్టుల జట్ల క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు. టాస్ గెలిచిన జర్నలిస్టుల జట్టు మొదట ఫీల్డింగ్ చేయడానికి నిర్ణయించింది. మొదట బ్యాటింగ్ చేసిన పోలీస్ జట్టులో కెప్టెన్ ఎస్సై రమేష్ అత్యధిక పరుగులు చేశారు. పోలీస్ జట్టు 101 పరుగులు చేయగా ఆ తర్వాత బ్యాటింగ్ కు దిగిన జర్నలిస్ట్ జట్టు కేవలం 55 పరుగులే చేసి ఓటమిపాలైంది. శికారి శ్రీనివాస్, పింజ సుదర్శన్ లు బౌలింగ్ లో ధారాళంగా పరుగులు ఇచ్చారు. జర్నలిస్టు జట్టులో సాజిద్ మూడు క్యాచ్ లు పట్టి అందరి అభినందనలు అందుకున్నారు. పోలీస్ జట్టులో లక్ష్మీనారాయణ, సదానందం చక్కటి బౌలింగ్ చేసి రాణించారు. పోలీస్ జట్టు కెప్టెన్ ఎస్సై రమేష్ బ్యాటింగ్ లో రాణించి జట్టు విజయంలో కీలకంగా వ్యవహరించారు. మ్యాచ్ ముగిసిన తర్వాత ఇరుజట్లతో సీఐ సత్యనారాయణ గౌడ్ గ్రూప్ ఫోటో దిగి క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ మ్యాచ్ లో పోలీస్ జట్టు తరుపున ఎస్సై రమేష్ (కెప్టెన్), లక్ష్మీనారాయణ, కిరణ్, హరీష్, రాములు, వినయ్, శ్రీనివాస్, సుమన్, సదానందం, అశోక్, ప్రణీత్, జర్నలిస్టుల జట్టులో పింజ సుదర్శన్ (కెప్టెన్), మ్యాకల దినేష్ (వైస్ కెప్టెన్), కీపర్ గా రాకేష్, గణేష్ గౌడ్, మహేష్, రాజేష్, షికారి శ్రీనివాస్, గట్ల వినోద్, సాజిద్, రాజేందర్, రాంపూర్ శ్రావణ్, కోచ్ గా రాజేశ్వర్ గౌడ్, మేనేజర్ లుగా సాత్ పుతే శ్రీనివాస్, పార్థ్యం సంజీవ్, దూద్ వాడ్ శ్రీనివాస్, కోడె మనోహర్ పాల్గొన్నారు.

అఖండ భూమి

సోమవారం 03-11-2025

# అండర్ పాస్ బ్రిడ్జికిరువైపుల రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి




ప్రయాణికులకు కష్టంగా మారిన రోడ్డు ప్రయాణం....

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ....

**ఆలేరు నవంబర్ 2. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వే గేట్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న అండర్పాస్ బ్రిడ్జికిరువైపుల చేపట్టిన రోడ్డు చిన్నపాటి వర్షానికి గుంతల మయంగా మారి, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపిస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ మాట్లాడుతూ అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభమై సంవత్సరం గడిచిన నేటికీ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. అండర్ పాస్ బ్రిడ్జి ఇరువైపుల నిర్మించిన తాత్కాలిక రోడ్డు పూర్తిగా గుంతల మయమై ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారి, ప్రజలకు అసౌకర్యంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్ణీత సమయంలో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడంతో ఆలేరు పట్టణ ప్రజలతో పాటు నిత్యం ఈ మార్గం గుండా ప్రయాణం చేసే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గుర్రంతో ప్రమాదాలకు గురయ్యారని చెప్పారు. ప్రయాణికుల వాహనాలు సైతం ఈ రోడ్డు కుంట ప్రయాణించడం వలన పాడైపోయిన సంఘటనలు అని గుర్తు చేశారు. ప్రజల ఇబ్బందులను కాంట్రాక్టర్ పట్టించుకోకపోవడంతో ఆలేరు అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆరోపించారు. సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయకపోవడంతో కాంట్రాక్టర్ ఆడిందే ఆట, పాడింతే పాటగా మరిందని చెప్పారు. రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులను పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యం చేయడంతో పనులలో నిర్మాణ నాణ్యతాపనులు లోపించాయని ఆరోపించారు. ఈ బ్రిడ్జి దశాబ్దాల తరబడి ప్రజలకు ఉపయోగపడే విషయాన్ని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ గుర్తుంచుకొని నిర్మాణ పనులు నాణ్యతతో ఉండే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, నాణ్యమైన నాణ్యమైన పనులను చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లు ఆదేశించాలని కోరారు. బ్రిడ్జి కిరువైపులా రోడ్డు పనులను చేపట్టి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్య, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, టంగుటూరు తాజా మాజీ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, ప్రజా సంఘాల నాయకులు ఇక్కిరి శ్రీనివాస్, తమ్మడి అంజయ్య, చీయబోయిన కొమురయ్య, గడ్డం మంకయ్య, కుర్రి సత్యనారాయణ, ఐల యాకయ్య, కోమ్మిడి గోపాల్ రెడ్డి, ఇక్కిరి బీరయ్య, కళ్లెపు నిశాంత్, చింతకింది సిద్దులు, కోమ్మిడి నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు....

# ఇది ఏంది శైలజా మేడం.. ఈ ప్రిన్సిపల్ మాకొద్దు బాబోయ్

నాగర్ కర్నూల్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల డిగ్రీ

కళాశాల విద్యార్థినీల ఆందోళన

హాస్టల్ విద్యార్థుల నోరు కొట్టి మెస్ సరుకులు తరలింపు

బాధిత విద్యార్థినీల ఆందోళన

విద్యార్థుల వద్ద డబ్బుల వసూలు








**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** నిర్వహిస్తున్న నాగర్ కర్నూల్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థినిల ఆందోళన పై నమ్మలేని నిజాలు విద్యార్థినిల ద్వారా బయటికి వస్తున్నాయి. గతంలో సూర్యాపేట గురుకుల కళాశాలలో అనేక అవినీతి అక్రమాల దౌర్జన్యాల ఆరోపణలు ఎదుర్కొన్న ప్రస్తుత కళాశాల ప్రిన్సిపల్ శైలజ నడవడిక పద్ధతి విద్యార్థుల పట్ల వ్యవహరిస్తున్న తీరును విద్యార్థినిలు ప్రధానంగా తప్పుపడుతున్నారు. ప్రిన్సిపల్ శైలజ వ్యవహరిస్తున్న తీరును ఆ కళాశాల ఆర్ట్స్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని అమోఘ మీడియా ముందు ప్రిన్సిపల్ శైలజ వ్యవహరిస్తున్న తీరును వివరించారు. గతంలో సూర్యాపేటలో అనేక అక్రమాలకు పాల్పడి అదే విధంగా మద్యం బీర్ల సంఘటనలు బదిలీపై ఇక్కడికి వచ్చిన శైలజ ప్రిన్సిపాల్ తీరు సరిగ్గా లేదని విద్యార్థినిలు వివరించారు. తాను ఒక దళిత బిడ్డగా గ్రూప్ వన్ అధికారిగా చలామణి అవుతున్న ఆమె వద్ద కొంచెం కూడా మానవత్వం లేదని విద్యార్థినిలు వివరించారు. తాము కూడా దళిత విద్యార్థులమేనని 500 మంది విద్యార్థినీలకు 20 కేజీల మటన్ వస్తే అందులో కొంత మటన్ తానే ఉంచుకొని చాలీచాలని భోజనం పెడుతుందని విమర్శించారు. మెస్ సరుకులు ఎన్నో మూటకట్టి వాహనాలు తరలిస్తున్న ఆధారాలు కూడా తమ వద్ద ఉన్నాయని విద్యార్థినిలు పేర్కొన్నారు. ముఖ్యంగా ఫీజుల విషయంలో అక్రమంగా వ్యవహరిస్తున్నారని అదేవిధంగా వివాహం జరిగిన విద్యార్థులు ఎవరైనా ఉంటే వారు కట్నం ఎంత ఇచ్చారో అందులో సగం తనకు ఇవ్వాలని టార్చర్ పెడుతుందని విద్యార్థినిలు పేర్కొన్నారు. ఈ ప్రిన్సిపల్ శైలజకు మిగతా లెక్చరర్లు కూడా తోడుగా ఉంటారని వారి ద్వారా డబ్బులు వేయించుకొని వారి ద్వారా ప్రిన్సిపల్ శైలజ తెలివిగా డబ్బులు తీసుకుంటుందని విద్యార్థినిలను డబ్బుల కోసం బాగా ఇబ్బంది పెడుతుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాకే డబ్బులు రాక సరైన వసతులు లేక ఇబ్బంది పడుతున్నామని విద్యార్థిని ఆమెగా చెప్పడం గమనర్హం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యూస్ సైతం కళాశాల వ్యవహార తీరు రాణి నిధుల పట్ల నిలదీస్తూ విమర్శలు చేయడం గమనార్హామ్. ప్రిన్సిపల్ శైలజ వ్యవహార శైలిని తప్పుపడుతూ వందలాదిమంది విద్యార్థులు షాద్ నగర్ పట్టణానికి చేరుకొని పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేగుతుంది. ప్రిన్సిపల్ శైలజ తదితర సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుతో సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆగ్రహంతో ఉన్నారు ఈ నేపథ్యంలోని ఈ ధర్నా జరిగింది.

# ఇస్రో మరో భారీ ప్రయోగం.. నింగిలోకి 'బాహుబలి' రాకెట్!

శ్రీహరికోట నుంచి నేడు ఇస్రో కీలక ప్రయోగం

భారత గడ్డపై నుంచి అత్యంత బరువైన ఉపగ్రహ ప్రయోగమిది..

'బాహుబలి' ఎల్వీఎమ్3-ఎమ్5 రాకెట్ ద్వారా ప్రయోగం..

సాయంత్రం 5.26 గంటలకు నింగిలోకి దూసుకెళ్లనున్న రాకెట్..

4,410 కిలోల బరువున్న కమ్యూనికేషన్ ఉపగ్రహం సీఎమ్ఎస్-03..

చంద్రయాన్-3 మిషన్‌కు వాడిన రాకెట్‌తోనే ఈ ప్రయోగం..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరో చారిత్రక ప్రయోగానికి సిద్ధమైంది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి నేటి సాయంత్రం అత్యంత బరువైన కమ్యూనికేషన్ ఉపగ్రహం సీఎమ్ఎస్-03ను ప్రయోగించనుంది. భారత గడ్డపై నుంచి ప్రయోగిస్తున్న ఉపగ్రహాల్లో ఇదే అత్యంత బరువైనది కావడం విశేషం. ఈ ప్రయోగానికి సంబంధించిన కౌంట్‌డౌన్ సజావుగా కొనసాగుతోంది. మొత్తం 4,410 కిలోల బరువున్న ఈ ఉపగ్రహాన్ని 'బాహుబలి' అనే పేరున్న ఎల్వీఎమ్3-ఎమ్5 రాకెట్ ద్వారా భూస్థిర బదిలీ కక్ష్య లోకి ప్రవేశపెట్టనున్నారు. నేటి సాయంత్రం సరిగ్గా 5.26 గంటలకు రెండో ప్రయోగ వేదిక నుంచి ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది. ఇస్రో శాస్త్రవేత్తలు ఈ రాకెట్‌ను జీఎస్ఎల్వీ మార్క్-3గా కూడా పిలుస్తారు. సీఎమ్ఎస్-03 ఒక మల్టీ-బ్యాండ్ కమ్యూనికేషన్ ఉపగ్రహం. ఇది భారత భూభాగంతో పాటు విస్తారమైన సముద్ర ప్రాంతాలకు కమ్యూనికేషన్ సేవలను అందిస్తుంది. అయితే, దీనిని సైనిక నిఘా అవసరాల కోసం కూడా ఉపయోగించవచ్చనే అంచనాలున్నప్పటికీ, ఇస్రో ఈ విషయంపై అధికారికంగా స్పందించలేదు. ఇప్పటివరకు ఇస్రో ప్రయోగించిన అత్యంత బరువైన ఉపగ్రహం 5,854 కిలోల జీశాట్-11. అయితే, దానిని 2018లో ఫ్రెంచ్ గయానా నుంచి విదేశీ రాకెట్ ద్వారా ప్రయోగించారు. కానీ, పూర్తిగా స్వదేశీ గడ్డపై నుంచి ప్రయోగిస్తున్న వాటిలో మాత్రం సీఎమ్ఎస్-03నే అత్యంత బరువైనది. 4,000 కిలోల బరువైన ఉపగ్రహాలను సైతం మోసుకెళ్లే సామర్థ్యమున్న ఎల్వీఎమ్3 రాకెట్‌తో ఇస్రో పూర్తి స్వయంసమృద్ధి సాధించింది. గతేడాది చంద్రయాన్-3 మిషన్‌ను విజయవంతంగా నింగిలోకి మోసుకెళ్లింది కూడా ఇదే ఎల్వీఎమ్3 రాకెట్. ఈ రాకెట్ ద్వారా చేపడుతున్న ఐదో ఆపరేషనల్ ఫ్లైట్ ఇది. ప్రస్తుతం రాకెట్‌ను ప్రయోగ వేదికపైకి చేర్చి, అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఇస్రో వర్గాలు తెలిపాయి.

# నవీన్ యాదవ్ గెలుపుతో ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెప్పాలి







**ఆలేరు నవంబర్ 2.(అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ పేరును నియోజకవర్గం లోని ప్రతి గడప, ప్రతి నోటా నవీన్ యాదవ్ పేరే వినిపిస్తుందని అన్నారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు ఆదివారం రోజు స్థానిక నాయకులు,ఆలేరు నియోజకవర్గ నాయకులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రతి కాలనీ లో కలయా తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారు ప్రజల్లో ఉన్నారని..ఆ ప్రజాబలమే ప్రజాపాలన కోసం నవీన్ యాదవ్ గారిని గెలిపిస్తారన్నారు... బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో ఎన్ని అసత్య ప్రచారాలు చేసిన జూబ్లీహిల్స్ ప్రజల మధ్య నవీన్ యాదవ్ పుట్టి పెరిగి కష్ట కాలంలో చేసిన సహాయాన్ని గుర్తు చేస్తున్నారని..అందుకే ప్రతి ఒక్కరి నోట నవీన్ యాదవ్ గారి పేరు వినిపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

# ఏకోపాధ్యాయ పాఠశాలలకు నిధులివ్వాలి

టి.టి.యు." డిమాండ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలోని ఏకోపాధ్యాయ పాఠశాలలకు నిధులను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ టీచర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు టి.టి.యు. కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం.డి. ముజిబొద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాంబ్లె గోపాల్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పాండ్రె శ్రీనివాసులు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ఒకటి నుంచి పది మంది విద్యార్థుల వరకు ఉన్న ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలలకు మొదటి విడత 50 శాతం కాంపోజిట్ స్కూల్ గ్రాంట్ ను విడుదల చేయకపోవడం శోచనీయమని అన్నారు. నిధులను విడుదల చేసినట్టు ఉత్తర్వులను విడుదల చేసినప్పటికీ పాఠశాలల ఖాతాల్లో మాత్రం నిధులు జమ కాలేదని తెలిపారు. ఇప్పటికైనా పాఠశాల విద్యాశాఖ సంచాలకులు వెంటనే స్పందించి స్కూల్ గ్రాంట్ ను విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు..

# ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై సుప్రీంకోర్టును మరో 8 వారాలు గడువు కోరిన స్పీకర్...

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** సుప్రీంకోర్టు విధించిన 3 నెలల గడువులో కేవలం నలుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేలను మాత్రమే విచారించిన స్పీకర్. మరో ఆరుగురు ఎమ్మెల్యేలను విచారించడానికి 8 వారాలు గడువు కోరిన స్పీకర్. సుప్రీంకోర్టులో ఇంకా అడ్మిట్ అవ్వని స్పీకర్ పిటిషన్. మరోవైపు సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం తుంగలో తొక్కి, 3 నెలల సమయం వృథా చేశారని ఆరోపించిన బీఆర్ఎస్ పార్టీ. దానం నాగేందర్, కడియం శ్రీహరిలను విచారించకుండా కావాలని సాకులు చెప్తున్నారని.. అదనపు గడువు ఇవ్వకుండా, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్ వేసిన బీఆర్ఎస్ పార్టీ.

# మరోసారి కొత్త ఓటర్ల నమోదుకు ఈసీ ఆదేశాలు..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** మరోసారి కొత్త ఓటర్ల నమోదుకు ఈసీ ఆదేశాలు తెలంగాణ : స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తులో భాగంగా గ్రామ పంచాయతీ వార్డుల వారీ ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్లను మరోసారి నమోదు చేయాలని ఎస్ఈసీ శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. గత నెల 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండి, కేంద్ర ఎన్నికల సంఘం రూపొందించే శాసనసభ నియోజకవర్గాల ఓటర్ల జాబితాలో ఈ నెల 15 వరకు నమోదయ్యే గ్రామీణ ఓటర్లను 'స్థానిక' ఎన్నికల ఓటర్ల జాబితాలో చేర్చాలని సూచించింది. ఎన్నికలు వాయిదా పడినా, మళ్లీ నిర్వహించాల్సి వస్తే ముందు జాగ్రత్తగా ఈ చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.

# జూబ్లీ హిల్స్ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి ఆపరేషన్ సింధూర్ పై అనుచిత వ్యాఖ్యలకు దిష్టిబొమ్మ దహనం..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** నిరసనగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద ఆదివారం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు మాట్లాడుతూ. గత రెండు సంవత్సరాల పాలనలో ఒక్క మంచి పని చేయకపోవడంతో ఓటు అడిగే ముఖం లేక రాష్ట్ర ముఖ్య మంత్రి సైనికులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఆపరేషన్ సింధూర్ నీ అవమానిస్తూ ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం సమంజసం కాదు అని, జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో ఓటమి భయంతోనే రేవంత్ రెడ్డి బీజేపీ పై, కేంద్ర మంత్రులపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాజకీయాల్లోకి సరిహద్దు వివాదాలను, సైనికులను తీసుకు రావద్దు అని హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇచ్చిన హామీ నీ ఒక్కటి నెరవేర్చలేదని అలాంటి కాంగ్రెస్ ఉప ఎన్నికల్లో గెలుపు కోసం ఆపసోపాలు పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ గెలుపు తోనే అభివృద్ధి సాధ్యం....









**ఆలేరు నవంబర్ 2. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ గెలుపుతోనే నియోజకవర్గం అభివృద్ధి అన్ని రంగాలలో సాధ్యం అవుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి అన్నారు. ఆదివారం నాడు జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీలలో ఇంటింటికి వెళ్లి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా పలు క్రైస్తవ చర్చిలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, రాష్ట్ర మహిళా అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణి ప్రభాకర్, నవీన్ యాదవ్ సతీమణి వర్ష తో కలిసి ప్రజలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రజలు నవీన్ యాదవ్ చేతి గుర్తుపై ఓటు వేస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరి నూట నవీన్ యాదవ్ పేరు రావడం ద్వారా ఆయన అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు....

# కొండపై ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్న కొబ్బరి వ్యాపారులు



**యాదగిరిగుట్ట నవంబర్ 2. (అఖండ భూమిని న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులను కొండపై కొబ్బరికాయల వ్యాపారులు నిలువు దోపిడీ చేస్తున్నారు. ఒక్కో కొబ్బరికాయను ?100 చొప్పున విక్రయిస్తుండడంతో ఇదేమిటని ప్రశ్నించిన భక్తులపై కొబ్బరికాయల వ్యాపారులు తమ జులుం ప్రదర్శిస్తున్నారు. ఆలయ అధికారులు స్పందించి కొబ్బరికాయల వ్యాపారులపై తగిన చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు....

అఖండ భూమి



# మేలు మరిచి విషం చిమ్మింది భారతీయుల దెబ్బకు టర్కీ, అజర్‌బైజాన్ విలవిల




చెరపకురా చెడేవు..” అంటారు మన పెద్దలు. ఇప్పుడు ఇదే సామెతను టర్కీస్‌లో గుర్తు చేసుకుంటోంది ఆ దేశం. భారతదేశంపై దాడికి పాకిస్తాన్‌కు ఆయుధాలు అందించిన టర్కీని.. కోలుకోలేని దెబ్బతిస్తున్నారు భారతీయులు. బాయ్‌కాట్ టర్కీ అంటూ టూరిజంతోపాటు వస్తువులను కూడా బహిష్కరిస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న టర్కీకి భారతీయుల బాయ్‌కాట్ నిర్ణయం పిడుగులా మారింది. అపకారికి సైతం ఉపకారం చేయడం భారత్ నైజం. కానీ ఆపదలో ఆదుకున్న ఉపకారికి కూడా అపకారం తలపెట్టి తన బుద్ధిని చాటుకుంది టర్కీ. పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు, వారి స్థావరాలను అంతం చేయడమే లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్‌ను చేపట్టింది భారత్. దీంతో పాక్‌కు అనుకూలంగా వ్యవహరించిన టర్కీ.. మనదేశంపై దాడి చేసేందుకు క్షిపణులు, డ్రోన్లను సరఫరా చేసింది. ఆ డ్రోన్లతోనే భారత భూభాగంపై దాడి చేసింది పాకిస్తాన్. 2023లో టర్కీని భారీ భూకంపం వణికించినప్పుడు అన్ని దేశాల కంటే ముందు ఆపరేషన్ దోస్త్ పేరుతో ఆదుకుంది భారత ప్రభుత్వం. ఆ మేలును మరిచిపోయిన టర్కీ.. భారత్‌పైనే విషం చిమ్మింది. దీంతో ఎర్డోగాన్ ప్రభుత్వం తీరుపై తీవ్రంగా మండిపడుతున్నారు..భారతీయులు. టర్కీ చేసిన ద్రోహంతో రగిలిపోతున్న భారతీయులు బాయ్‌కాట్‌టర్కీ పేరుతో సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేస్తున్నారు. అంటూ ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులను నిరాకరిస్తున్నారు. టర్కీ పర్యాటకంతో పాటు టర్కీ ఎయిర్ లైన్స్ కోసం మనం ఖర్చు చేసే ప్రతి రూపాయి మన జాతి ప్రయోజనాలకు వ్యతిరేకంగా నిలబడే వారికి మద్దతు ఇస్తుందని.. అందుకే ఈ బాయ్ కాట్ టర్కీ ఉద్యమం అని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. టర్కీతో పాటు పాకిస్తాన్‌కు మద్దతుగా నిలిచిన అజర్‌బైజాన్‌కు కూడా భారతీయులు షాక్ ఇస్తున్నారు. ఆ రెండు దేశాలకు ట్రావెల్ బుకింగ్ సేవలు అందించే పలు ప్రముఖ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు కొత్త బుకింగ్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. అంతే కాకుండా అత్యవసరం అయితే తప్ప ఆ దేశాలకు ప్రయాణాలు పెట్టుకోవద్దని సూచిస్తున్నాయి. ప్రముఖ టూరిస్ట్ సర్వీసెస్ సంస్థ 'కాక్స్ అండ్ కింగ్స్'.. టర్కీ, అజర్‌బైజాన్‌లకు కొత్త బుకింగ్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. మరో ఆన్‌లైన్ ట్రావెల్ ఏజెన్సీ ఈజ్ మై ట్రిప్ కూడా అత్యవసర పరిస్థితులుంటే తప్ప టర్కీ, అజర్‌బైజాన్‌లను సందర్శించవద్దని కోరింది. ట్రావోమింట్ అనే మరో ట్రావెల్ ప్లాట్‌ఫామ్ కూడా టర్కీ, అజర్‌బైజాన్‌లకు సంబంధించిన అన్ని రకాల ప్రయాణ ప్యాకేజీలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే చేసుకున్న బుకింగ్‌లు రద్దు చేసుకుంటే ఎలాంటి క్యాన్సలేషన్ ఫీజులు వసూలు చేయబోమని స్పష్టం చేసింది. గోవాలో టర్కిష్ పౌరులకు ఎలాంటి వసతి సేవలను అందించకూడదని తాము నిర్ణయించుకున్నట్లు గోవా విల్లాస్ సంస్థ వెల్లడించింది. టర్కిష్ ఎయిర్ లైన్స్‌తో తన భాగస్వామ్యాన్ని ముగించినట్లు గో హోమ్ స్టేస్ సంస్థ ప్రకటించింది. పర్యాటకంపై ఆధారపడ్డ ఆ దేశాలపై ఈ నిర్ణయం భారీగా ప్రభావం చూపుతోంది. పుణేలోని వ్యాపారులు సైతం టర్కీ యాపిల్స్‌ను బహిష్కరిస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు. దీంతో స్థానిక మార్కెట్‌లో టర్కీ యాపిల్స్ కనిపించకుండా పోయాయి. పుణే మార్కెట్‌లో టర్కీ యాపిల్స్ సీజన్ టర్నోవర్ రూ.1200 కోట్ల వరకు ఉంటుందని అంచనా. వ్యాపారుల తాజా నిర్ణయం పండ్ల మార్కెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపనుంది. అయినప్పటికీ వర్తకులు దీన్ని కేవలం ఆర్థిక నిర్ణయంగా కాకుండా, ప్రభుత్వానికి, సాయుధ బలగాలకు సంఘీభావంగా చూస్తున్నామని చెబుతున్నారు. ఇక ఈ మధ్యకాలంలో టర్కీ మార్బుల్, కార్పెట్స్, డిజైనర్ వేర్స్, ఫర్నిచర్, లైట్స్‌కు కూడా భారత్‌లో డిమాండ్ పెరిగింది. తాజా పరిణామాల నేపథ్యంలో వాటి వ్యాపారంపై కూడా ప్రభావం కనిపిస్తోంది. దీంతో ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న టర్కీకి..భారతీయుల నిర్ణయం పిడుగులా మారింది.

# స్వల్పంగా పెరిగిన పసిడి ధర, స్థిరంగా కొనసాగుతున్న వెండి ఈ రోజు ప్రధాన నగరాల్లో గోల్డ్, సిల్వర్ ధరలు ఎలా ఉన్నాయంటే




గత కొన్ని రోజుల క్రితం ఆల్ టైం హైకి చేరుకున్న పసిడి ధర క్రమంగా దిగివస్తుంది. రెండు రోజులుగా తగ్గుదల చూసిన పసిడి ధరతో దేశీయంగా కూడా పసిడి ధర పరుగుకి కళ్ళెం పడింది అని భావిస్తున్న నేపథ్యంలో నేడు స్వల్పంగా పెరిగింది. అయితే బంగారంతో పాటు వెండి ధరల్లో కూడా హెచ్చుతగ్గులు ఉంటున్నాయి. కానీ గత కొన్ని నెలలుగా కిలో వెండి లక్ష రూపాయలు మార్క్ ని దిగడం లేదు. ఈ నేపథ్యంలో మే 14 వ తేదీన పసిడి, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. బంగారం ధరలపై అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం దేశీయంగా పడుతుంది. డాలర్ మారకం ఆధారంగా పసిడి ధరలు ఉంటాయి. ఈ నేపథ్యంలో దేశీయంగా బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు ఏర్పడుతున్నాయి. గత రెండు రోజులుగా దిగి వచ్చిన పసిడి ధర ఈ రోజు కొంత మేర పెరిగింది. అయితే ఇప్పుడిప్పుడే యుద్ధ భయాలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర తగ్గుతుందని భావిస్తున్న పసిడి ప్రియులకు షాక్ ఇచ్చి స్వల్పంగా పెరుగుదలను నమోదు చేసింది. అయితే బంగారం బాటలో పయనిస్తున్న వెండి ధరలు ఈ రోజు మాత్రం స్థిరంగా కొనసాగుతున్నాయి. నేపథ్యంలో మే 14 తేదీ బుధవారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలోని ప్రధాన నగరాల్లో సహా దేశంలోని ప్రధాన నగరాల్లో ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం..

**తెలుగు రాష్ట్రాల్లో నేటి ధరలు**

ఈ రోజు అంటే మే 14 వ తేదీ బుధవారం తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరల గురించి తెలుసుకుందాం.. హైదరాబాద్ లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 88,560 ఉంది. మంగళవారంతో పోల్చితే రూ.10 పెరిగింది. మరోవైపు ప్యూర్ గోల్డ్‌అంటే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర కూడా పది రూపాయలు పెరిగి రూ.96,610 లు గా కొనసాగుతోంది. ఇవే ధరలు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన రాజమండ్రి, విజయవాడ, విశాఖపట్టణం, పొద్దుటూరు, వరంగల్ నగరాల్లో కూడా కొనసాగుతున్నాయి.

**దేశంలో ప్రధాన నగరాల్లో నేటి పసిడి ధరలు**

ఈ రోజు దేశ రాజధాని ఢిల్లీలో బంగారం ధర 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 88710 ఉంది. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 96760ఉంది. చెన్నై లో ఈ రోజు 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ 88,560ఉంది. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.96,610లుగా కొనసాగుతోంది. దేశ రాజధాని ముంబైలో ఈ రోజు బంగారం ధర 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.88,560 లు ఉండగా 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 96,610 లుగా కొనసాగుతోంది కోల్‌కతాలో ఈ రోజు బంగారం ధర 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.88,560 ఉంది, ప్యూర్ గోల్డ్ (24 క్యారెట్ల బంగారం) 10 గ్రాములకు రూ. 96,610ఉంది. బెంగళూరులో ఈ రోజు బంగారం ధర 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.88,560 ఉంది, ప్యూర్ గోల్డ్ (24 క్యారెట్ల బంగారం) 10 గ్రాములకు రూ. 96,610గా కొనసాగుతోంది కేరళలో ఈ రోజు బంగారం ధర 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.88,560 ఉంది, ప్యూర్ గోల్డ్ (24 క్యారెట్ల బంగారం) 10 గ్రాములకు రూ. 96,610ఉంది.

**వెండి ధర ఎలా ఉన్నందంటే..**

బంగారం తర్వాత అత్యధికంగా కొనుగోలు చేసే లోహం వెండి. పండగలు, శుభకార్యాలు ఎ సందర్భంలోనైనా సరే వెండి వస్తువుల కొనుగోలుకు ఆసక్తిని ఎక్కువ చూపిస్తున్నారు. గత కొన్ని ఏళ్లుగా వెండిపై పెట్టుబడులు పెట్టడం లాభసాటిగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో వెండి ధరలు గత కొన్ని రోజులుగా కిలో లక్షకు పైగా ఉంటుంది. అయితే ఈ రోజు వెండి ధరలో ఎటువంటి మార్పులు చోటు చేసుకోలేదు. స్థిరంగా కొనగాతోంది. దీంతో ఈ రోజు కిలోవెండి రూ. 1,08,900లుగా కొనసాగుతోంది.

# రియల్ ఎస్టేట్ లో పెట్టుబడి పెడుతున్నారా జాగ్రత్తలు తీసుకోకపోతే ఇక అంతే



భారతీయ సంప్రదాయంలో పండగలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిసి అందరూ ఎంతో ఉత్సాహంగా జరుపుకొంటారు. దసరా, దీపావళి, హోలీ.. ఇలా ఏ పండగ వచ్చినా అందరూ సొంత గ్రామానికి చేరుకుని సంబరాలు చేసుకుంటారు. అలాగే పండగల రోజు కొత్త పని చేయడం శుభప్రదంగా భావిస్తారు. ఆ రోజు బంగారు ఆభరణాలు, వాహనాలు కొనుగోలు చేయడం, రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు పెట్టడానికి ప్రాధాన్యమిస్తారు. నేడు భూమి విలువ రోజురోజుకూ పెరుగుతోంది. ప్రతి ఒక్కరూ వాటిని కొనడానికి ప్రాధాన్యమిస్తున్నారు. దీంతో రియల్ ఎస్టేట్ రంగం ప్రగతి పథంలో దూసుకుపోతోంది. అయితే ఈ రంగంలో పెట్టుబడి పెట్టే ముందు కొన్ని అంశాలను గమనించాలని నిపుణులు సూచిస్తున్నారు. అవి ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**ప్రాథమిక అంశాలు**

రియల్ ఎస్టేట్ సంస్థలు తమ భూములను కొనుగోలు చేసేవారికి అనేక ఆకర్షణీయమైన డిస్కౌంట్లు ప్రకటిస్తాయి. వాటినే కాకుండా కొన్ని ప్రాథమిక అంశాలపై కొనుగోలుదారులు అవగాహన పెంచుకోవాలి. భూమి ఉన్న ప్రదేశం, డెవలపర్ ట్రాక్ రికార్డు, ఆమోదాలు, మౌలిక సదుపాయాలు, ఇతర ప్రాంతాలతో కనెక్టివిటీ వంటి వాటిని చూసుకోవాలి. ప్రస్తుతం టైర్ 2 నగరాల్లో రియల్ ఎస్టేట్ జోరుగా సాగుతోంది. తక్కువ ఈఎంఐలు, నో కాస్ట్ డౌన్ పేమెంట్, ప్రత్యేక పండగ పథకాలను అందజేస్తున్నారు.

**పన్ను ప్రయోజనాలు**

రియల్ ఎస్టేట్ లోని పెట్టుబడులకు ఆదాయపు పన్ను చట్టం ప్రకారం కొన్ని మినహాయింపులు లభిస్తాయి. హౌసింగ్ రుణాలు, వాటి చెల్లింపులను కొనుగోలుదారులు క్లెయిమ్ చేసుకోవచ్చు. ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో పెట్టుబడి పెడితే రాబోయే ఏడ్దాదిలో పన్ను ప్రయోజనం పొందవచ్చు.

**విద్యార్థులు మళ్లీ బడిబాట.. తెరుచుకోనున్న విద్యాసంస్థలు!**

**జీతాల పెరుగుదల**

వివిధ కంపెనీల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో జీతాలు పెరుగుతాయి. ఆ పెరిగిన మొత్తాన్ని రియల్ ఎస్టేట్ లో పెట్టుబడిగా పెడితే బాగుంటుంది. మీకు ఇష్టమైన పండగ రోజు ఈ నిర్ణయం తీసుకుంటే.. మీకు దీర్ఘకాలంలో ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఈ ఆర్థిక క్రమశిక్షణతో మీరు కొంత కాలానికి సొంతింటి వారవుతారు.

**అవగాహన**

రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు, ఇళ్ల కొనుగోలు తదితర విషయాలపై వెంటనే నిర్ణయం తీసుకోకూడదు. ముందుగా మార్కెట్ పరిస్థితులు, భూమి విలువ తదితర వాటిపై అవగాహన పెంచుకోవాలి. చాలా రియల్ ఎస్టేట్ కంపెనీలు తమ కస్టమర్లకు బంగారు నాణేలు తదితర వివిధ బహుమతులు అందిస్తాయి. అయితే భూమి విలువ, అనుకూలమైన ఫైనాన్సింగ్ నిబంధనలు, పారదర్శక లావాదేవీలు తదితర వాటిని కొనుగోలుదారులు ఆలోచించాలి. తాము పెట్టిన పెట్టుబడికి దీర్ఘకాలంలో మంచి రాబడి వచ్చేలా ఉండాలి. కాబట్టి భూమి విలువ, మార్కెట్ పరిస్థితులపై అవగాహన పెంచుకుని రియల్ ఎస్టేట్ లో పెట్టుబడి పెట్టాలి.

# ముమ్మిడివరం ఆర్టీసీ బస్టాండ్ పునరుద్ధరణకు ఆర్టీసీ అధికారులు చర్యలు ప్రారంభం..








**ముమ్మిడివరం నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** ముమ్మిడివరం ఆర్టీసీ బస్టాండ్ పునరుద్ధరణకు ఆర్టీసీ అధికారులు ముందుకు వచ్చారు. గత 24 రోజులుగా నిరాహారదీక్ష చేస్తున్న మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి చీకురుమెల్లి రవికుమార్ దీక్షకు స్పందించిన అధికారులు, త్వరలోనే ముమ్మిడివరం ఆర్టీసీ బస్టాండ్ పునఃప్రారంభం చేస్తామని హామీ ఇచ్చారు. అమలాపురం డిపో మేనేజర్ డీఎల్.ఎన్. శర్మ శనివారం బస్టాండ్‌ను ప్రత్యక్షంగా పరిశీలించారు. రోడ్డు పైనే ప్రయాణాలు సాగిస్తున్న ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో, బస్టాండ్ భవనం అభివృద్ధి, బస్సుల రాకపోకలకు అవసరమైన రహదారులు, ప్రయాణికులకు కావాల్సిన మౌలిక సదుపాయాల ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఇంజనీరింగ్ విభాగం సిబ్బందితో ప్రణాళికలు సిద్ధం చేసి, పనులు ఇప్పటికే ప్రారంభించామని డీఎం శర్మ వెల్లడించారు. బస్టాండ్ పునరుద్ధరణ చర్యలపై ముమ్మిడివరం ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు వరలబాబుతో పాటు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల వల్ల కార్మికులు అప్రమత్తంగా ఉండాలి

సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర





**పత్తికొండ నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్) :** సీజనల్ వ్యాధుల వల్ల కార్మికులు అప్రమత్తంగా ఉండాలని ఆదివారం ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి సీజనల్ వ్యాధుల విష జ్వరాల బారిన పడ్డ కార్మికులను పరామర్శించిన సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల దోమలు విపరీతంగా గ్రామీణ ప్రాంతాల్లో మరియు పట్టణంలో పెరగడం వీటివల్ల రోజువారి కూలీలు వ్యవసాయ పారిశుద్ధ్య కార్మికులు గుజిరి లో పనిచేసే కార్మికులు పారిశుద్ధ్య కార్మికులు నిత్యం అపరిశుభ్రమైనటువంటి ఏరియాలో పనిచేయడం వల్ల ఇలాంటి విష జ్వరాల వల్ల దోమకాటుకు గురవడం జరుగుతుందని పత్తికొండ ప్రభుత్వ హాస్పిటల్ లో మెరుగైన వైద్యం కూడా అందిస్తున్నారని వెంటనే ఎలాంటి జ్వరం వచ్చిన ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి అన్ని పరీక్షలు చేయించుకుని వాటికి తగ్గ వైద్యం తీసుకుని వారి ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరుచుకోవాలని ఆయన తెలిపారు. అలాగే వైద్య సిబ్బందితో ఆయన మాట్లాడుతూ వైద్యం కోసం వచ్చిన ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించి ఇమ్యూనిటీ పవర్ పెంచడానికి గుల్కోస్ లాంటివి వారికి అందజేయాలని తెలియజేశారు.

# ఒక్కసారి చెల్లిస్తే చాలు జీవితాంతం లక్ష రూపాయల పెన్షన్




ఒక యాన్యుటీ ప్లాన్. దానిని కొనుగోలు చేసిన తర్వాత మీరు దానిలో మీ పెన్షన్ పరిమితిని నిర్ణయించవచ్చు. దీనిలో నిర్ణయించబడిన పెన్షన్ మీకు పదవీ విరమణ తర్వాత జీవితాంతం అందుతుంది. మీరు 55 సంవత్సరాల వయస్సులో ఈ ప్లాన్‌ను.. ప్రతి ఒక్కరూ తమ సంపాదన నుండి కొంత మొత్తాన్ని ఆదా చేసి అలాంటి ప్రదేశంలో పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేసుకుంటారు. డబ్బు సురక్షితంగా ఉండే చోట, తన పెట్టుబడిపై గొప్ప రాబడిని పొందే చోట పెట్టుబడికి ప్లాన్ చేసుకుంటారు. నేటి కాలంలో అనేక పెట్టుబడి ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. కానీ ఈ రోజు మనం దేశంలోనే అతిపెద్ద బీమా సంస్థ ఎల్ఐసీ పథకం గురించి తెలుసుకుందాం. ఇది మీ వృద్ధాప్యాన్ని మెరుగుపరుస్తుంది. ఎల్ఐసీ పదవీ విరమణ పథకం బాగా ప్రాచుర్యం పొందింది. ఇది పదవీ విరమణ తర్వాత మీకు ఆర్థిక భద్రతను అందిస్తుంది. ఈ పథకం పేరు %ూ×జ% న్యూ జీవన్ శాంతి ప్లాన్.

**ఈ ప్లాన్‌లో మీకు రెండు ఆప్షన్లు లభిస్తాయి:**

ఎల్ఐసీ న్యూ జీవన్ శాంతి ప్లాన్ పెట్టుబడి ద్వారా పదవీ విరమణ తర్వాత మీకు క్రమం తప్పకుండా పెన్షన్ హామీ ఇస్తుంది. అంటే అందులో ఒక్కసారి పెట్టుబడి పెట్టిన తర్వాత పదవీ విరమణ తర్వాత కూడా మీకు జీవితాంతం పెన్షన్ అందుతూనే ఉంటుంది. ఈ పాలసీ తీసుకోవడానికి వయోపరిమితి 34 నుండి 79 సంవత్సరాలు. ఈ పథకంలో రిస్క్ కవర్ లేదు. కానీ ఇది అందించే ప్రయోజనాలు బాగా ప్రాచుర్యం పొందాయి. ఈ ప్లాన్‌లో మీకు కంపెనీ నుండి రెండు ఎంపికలు లభిస్తాయి. వీటిలో మొదటిది సింగిల్ లైఫ్ కోసం డిఫర్డ్ యాన్యుటీ, రెండవది జాయింట్ లైఫ్ కోసం హెఫ్టీ యాన్యుటీ. మీరు కోరుకుంటే మీరు రెండింటిలో దేనిలోనైనా పెట్టుబడి పెట్టవచ్చు.

**న్యూ జీవన్ శాంతి ప్లాన్:**

ఎల్ఐసి న్యూ జీవన్ శాంతి ప్లాన్ అనేది ఒక యాన్యుటీ ప్లాన్. దానిని కొనుగోలు చేసిన తర్వాత మీరు దానిలో మీ పెన్షన్ పరిమితిని నిర్ణయించవచ్చు. దీనిలో నిర్ణయించబడిన పెన్షన్ మీకు పదవీ విరమణ తర్వాత జీవితాంతం అందుతుంది. మీరు 55 సంవత్సరాల వయస్సులో ఈ ప్లాన్‌ను కొనుగోలు చేస్తే ఆ సమయంలో మీరు రూ. 11 లక్షలు డిపాజిట్ చేసి ఐదేళ్లపాటు డిఫర్డ్ పీరియడ్ ఎంచుకోవాలి. ఆ తర్వాత మీరు మీ ఏకమొత్తంపై సంవత్సరానికి రూ.1,01,880 కంటే ఎక్కువ పెన్షన్ పొందవచ్చు. ఆరు నెలల ప్రాతిపదికన పొందే పెన్షన్ మొత్తం రూ. 49,911, నెలవారీ ప్రాతిపదికన పెన్షన్ రూ.8,149 అవుతుంది.

**కనీస పెట్టుబడి రూ. 1.5 లక్షల వరకు..**

ఇటీవలి కాలంలో న్యూ జీవన్ శాంతి ప్లాన్ కోసం యాన్యుటీ రేట్లు కూడా పెంచారు. ఈ పథకంలో ఎవరైనా పెట్టుబడి పెట్టవచ్చు. దీనిలో అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఈ పథకాన్ని ఎప్పుడైనా సరెండర్ చేయవచ్చు. అలాగే దీనిలో కనీసం రూ. 1.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. దీనికి గరిష్ట పరిమితి లేదు. ఈ కాలంలో పాలసీదారుడు మరణిస్తే, అతని ఖాతాలో జమ చేసిన మొత్తం మొత్తం నామినీకి అందిస్తారు.

# ఫ్యాక్షన్ గ్రామం బొమ్మిరెడ్డిపల్లెను సందర్శించిన ఎస్సై నరేష్



**వెల్దుర్తి, నవంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని గుండ్రెడ్డిపల్లి గ్రామాన్ని ఎస్సై ఎం. నరేష్ శనివారం బొమ్మిరెడ్డిపల్లె గ్రామాన్ని సందర్శించారు. ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటిసారిగా ఫ్యాక్షన్ గ్రామంగా పేరుగాంచిన బొమ్మిరెడ్డిపల్లెను సందర్శించి, గ్రామంలోని పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. డ్యూటీలో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడి భద్రతా వ్యవస్థపై సమీక్ష నిర్వహించారు. గ్రామ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ శాంతి భద్రతలు కాపాడేలా పోలీసులు పని చేయాలని ఎస్సై నరేష్ ఆదేశించారు. బొమ్మిరెడ్డి పల్లి గ్రామాన్ని ప్రత్యేకమైన దృష్టిలో ఉంచుకొని ఎటువంటి అవాంఛన్లు చోటు చేసుకుంటున్న చూడడమే పోలీస్ ధ్యేయం అన్నారు.

# ఏలేశ్వరంలో మహిళ వరల్డ్ కప్ కోసం భారీ స్క్రీన్ ఏర్పాటు చేసిన బొదిరెడ్డి గోపీ






**ఏలేశ్వరం( అఖండభూమి న్యూస్ నవంబర్ 2):** మహిళల వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా ఏలేశ్వరం లో పట్టణ టీడీపీ కార్యాలయము వద్ద టీడీపీ నాయకులు కౌన్సిలర్ బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి భారీ స్క్రీన్ ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ఇండియా మరియు దక్షణఆఫ్రికా కు జరిగే ఫైనల్ మహిళలు క్రికెట్ మ్యాచ్ ను తిలకించడానికి మహిళలు భారీ సంఖ్యలో హాజరయి మాచ్ తిలకించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఈ రోజు భారత దేశం గర్వించదగ్గ రోజని,మహిళావరల్డ్ కప్ లో ఇండియా టీమ్ ఫైనల్ కు రావడమని, సంతోషము వ్యక్తం చేశారు.ఇండియా టీమ్ విజయం సాధించలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో ఆసుపత్రికి అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్, జొన్నడ వీరబాబు, కౌన్సిలర్లు రాయుడు చిన్న, ఎండగుడి నాగబాబు,కోణాల వెంకట రమణ,అనతారపు రాజు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు..

# అమరవీరుల త్యాగాల పునాదులతో సమసమాజ నిర్మాణం కోసం పునరంకితం అవుదాం....

సిపిఐ ఎంఎల్ ఎన్ డి ఆర్ నాయకులు....




**యాదగిరిగుట్ట నవంబర్ 2. (అఖండభూమి న్యూస్):** నూతన ప్రజాస్వామిక విప్లవ సాధన కోసం అమరవీరులు చేసిన త్యాగాల పునాదులతో ప్రజా పోరాటాలకు పునరు అంకితమై, నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యాన్ని సాధించేందుకు ముందుకు సాగుదామని ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు పంగ అంజయ్య పిలుపునిచ్చారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని బహుపేట గ్రామంలో సిపిఐఎంఎల్ ఎన్డీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అమరవీరుల స్మారక దినోత్సవం సందర్భంగా పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి వస్పరి బాల మల్లేష్ పార్టీ జెండాను ఆవిష్కరించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై అమరవీరులకు నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన విప్లవకారుల త్యాగాలు ఎన్నటికీ వృథా కావని అన్నారు. అమరవీరుల పోరాటాలు ప్రజల హృదయాలలో చిలకాలం నిలిచి ఉంటాయని చెప్పారు. దేశ, రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది అమరవీరులు ప్రజా ఉద్యమాలలో అమరులు అయ్యారని గుర్తు చేశారు. వారి అడుగుజాడల్లో నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేసి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ రాష్ట్ర కన్వీనర్ వరలక్ష్మి, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు రవి, ఏఐకే మెస్ జిల్లా అధ్యక్షులు జన్నె మల్లేష్, నాయకులు వెంకటేష్, పి సునీల్, మహేష్, బి నరసింహులు, పి ఉపేందర్, కే మల్లేష్, కె ఐలయ్య, సాగర్, పి రవి, కే బాలరాజు, తదితరులు పాల్గొన్నారు....




# ఫెయిర్ అండ్ లవ్లీ బ్యూటీ మూవీకి నోటీసులు.. అసలేం జరిగిందంటే?

ఈ చిత్రం తర్వాత తెలుగులో యుద్ధం, కొరియర్ బాయ్ కళ్యాణ్ వంటి చిత్రాలు చేసిన ఈమె.. క్రమంగా తెలుగు ఇండస్ట్రీకి దూరమై.. హిందీ, పంజాబీ, తమిళ్ చిత్రాలలో నటిస్తూ కెరియర్ ను కొనసాగిస్తోంది. యామీ గౌతమ్.. ఒకప్పుడు ఫెయిర్ అండ్ లవ్లీ యాడ్ తో బుల్లితెర ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న ఈ చిన్నది.. తొలిసారి 'ఉల్లాస ఉత్సాహ' అనే కన్నడ సినిమా ద్వారా సినీ రంగంలోకి అడుగు పెట్టింది. ఏకూర్ అనే పంజాబీ చిత్రంలో నటించిన ఈమె 'నువ్విలా' అనే తెలుగు సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే అల్లు శిరీష్ హీరోగా వచ్చిన.. 'గౌరవం' సినిమాతో మంచి పాపులారిటీ అందుకుంది. ఈ చిత్రం తర్వాత తెలుగులో యుద్ధం, కొరియర్ బాయ్ కళ్యాణ్ వంటి చిత్రాలు చేసిన ఈమె.. క్రమంగా తెలుగు ఇండస్ట్రీకి దూరమై.. హిందీ, పంజాబీ, తమిళ్ చిత్రాలలో నటిస్తూ కెరియర్ ను కొనసాగిస్తోంది. %ూాశ్రీంశీ =ఘు౦% – ప్రధాని మోదీని కలిసిన చరణ్.. ఉపాసన స్పెషల్ గిఫ్ట్.. అలాంటి ఈమె తాజా చిత్రానికి నోటీసులు రావడంతో ఈ విషయం కాస్త ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. మరి అసలు ఏం జరిగిందో ఇప్పుడు చూద్దాం. యామి గౌతమ్, ఇమ్రాన్ హష్మీ తాజాగా నటిస్తున్న చిత్రం హక్. ఈ చిత్రం ఇప్పుడు చిక్కుల్లో పడింది. దివంగత షా బానో కుమార్తె సిద్దికా బేగం సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్, దర్శకుడు సుపర్న్ ఎస్ వర్మ, జంగ్లీ పిక్చర్స్, భవేజా స్టూడియోలకు లీగల్ నోటీసులు పంపారు. ముఖ్యంగా తమ నుండి ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా ఈ సినిమాను నిర్మించారని, వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించారని.. సినిమా ప్రమోషన్స్ తో పాటు సినిమా విడుదలను కూడా ఆపివేయాలి అంటూ ఆమె తన నోటీసులలో తెలిపారు. %ూాశ్రీంశీ =ఘు౦% – మరో హీరో కాంపౌండ్ లో వేణు 'ఎల్లమ్మ'..? విషయంలోకి వెళ్తే.. భారతదేశంలో భరణం దావాపై 1985లో కనీవినీ ఎరుగని రీతిలో షా బానో కి తీర్పు ఇచ్చింది సుప్రీం కోర్ట్. అలాంటి ఈమె వ్యక్తిగత జీవిత సంఘటనలను ఆధారంగా చేసుకొని హక్ సినిమా రూపొందించారని, ఇది తమ వ్యక్తిగత విషయాలను వక్రీకరించారని సిద్దికి ఆరోపించారు. నిజానికి షా బానో కేసులో సుప్రీంకోర్టు ముస్లిం మహిళలు విడాకుల తర్వాత భరణం పొందే హక్కును పొందుతారు అంటూ తీర్పుని ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయాన్ని ఇప్పుడు తప్పు దోవలో చూపిస్తున్నారు అంటూ సిద్దికీ బేగం నోటీసులు పంపించింది. %ూాశ్రీంశీ =ఘు౦% – హీరో మెటీరియల్ వివాదంపై కిరణ్.. కౌంటర్ ఇచ్చాడుగా! ముఖ్యంగా ఆర్టికల్ 21 కింద ఈ నోటీసులు పంపించినట్లు తెలుస్తోంది. గోప్యత , గౌరవ హక్కుల ఉల్లంఘన.. వ్యక్తిత్వం, ప్రచార హక్కుల ఉల్లంఘన , సెక్షన్ 356 %దీమీ% కింద పరువు నష్టం, కాపీ రైట్ ఉల్లంఘన తో పాటు కాపీ రైట్ చట్టం 1957 లోని సెక్షన్ 57, 63 కింద నైతిక హక్కులు, 1952 సినిమా ఆటోగ్రాఫ్ చట్టం సి బి ఎఫ్ సి మార్గదర్శకాల ఉల్లంఘన చట్టాల కింద కేసు నమోదు నమోదు చేశారు. అంతేకాదు తన లీగల్ నోటీసులో %జదీళీజ% సినిమా సర్టిఫికెట్ ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆమె మాట్లాడుతూ.." మేము హక్కు నిర్మాతలను సంప్రదించాము. కానీ వారి నుంచి ఎటువంటి స్పందన రాలేదు" అంటూ ఆమె తెలిపారు. ఇకపోతే ఈ సినిమాలో యామి గౌతమ్ ప్రధాన పాత్ర పోషిస్తూ ఉండగా.. ఇమ్రాన్ హష్మీ ఆమె భర్త అహ్మద్ ఖాన్ పాత్రను పోషిస్తున్నారు. ప్రస్తుతం లక్నోలోని కాకోరి, సందిలాతో పాటు ఇతర ప్రదేశాలలో ఈ సినిమా షూటింగ్ జరుపుకుంటుంది.

## పూజా హెగ్డేకి ఊహించని సర్ప్రైజ్.. ఫోటోలు వైరల్!



సెలబ్రిటీలు పబ్లిక్ ఫిగర్స్ కాబట్టి ఎక్కడైనా పబ్లిక్ లో కనిపించారంటే చాలు వారితో కరచాలనం చేయాలని, వారితో సెల్ఫీలు దిగాలని, వారితో ఒక్క మాటైనా మాట్లాడాలని, ఎంతోమంది అభిమానులు కలలు కంటూ ఉంటారు. ఫోటోగ్రాఫర్లైతే ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వారు ఎక్కడ కనిపించినా సరే ఫోటోలు తీస్తూ వారిని విసిగించిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే అలాంటి ఫోటోగ్రాఫర్ల (పాపరాజీలు) నుండి అనూహ్యంగా ఒక ఊహించని సర్ప్రైజ్ అందుకుంది బుట్ట బొమ్మ పూజా హెగ్డే. ముఖ్యంగా ఇది ఊహించని పరిణామం.. ఈ సర్ప్రైజ్ ఆమెకే కాదు.. ఈ సర్ప్రైజ్ సంబంధించిన వీడియోసోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో ఇది చూసిన అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. %ూాశ్రీంశీ =ఘు౦% – ప్రధాని మోదీని కలిసిన చరణ్.. ఉపాసన స్పెషల్ గిఫ్ట్.. అసలు విషయంలోకి వెళ్తే.. అక్టోబర్ 13వ తేదీన పూజా హెగ్డే పుట్టినరోజు.. 35 సంవత్సరాల పూర్తిచేసుకుని 36వ ఏడాదిలోకి అడుగు పెట్టబోతోంది. మరోవైపు లోకేష్ కనగరాజ్, రజనీకాంత్ కాంబినేషన్ లో వచ్చిన కూలీ సినిమాలో మోనిక పాటతో భారీ పాపులారిటీ అందుకున్న ఈమె తాజాగా ముంబై ఎయిర్పోర్టులో దర్శనమిచ్చింది. అక్కడ ఈమెకు ఊహించని సర్ప్రైజ్ ఒకటి ఎదురయింది. బ్లాక్ కలర్ క్రాప్ టాప్ పైన కోట్, మినీ స్కర్ట్ తో పాటూ ష్రగ్ ఇలా పూర్తిగా బ్లాక్ అండ్ బ్లాక్ లో దర్శనమిచ్చింది. విమానాశ్రయం నుండి బయటకి వస్తూ ఉండగా ఒక చిన్న సర్ప్రైజ్ బాక్స్ తో ఒక కెమెరామెన్ ఆమెను ఆశ్చర్యపరిచారు. మేడం ఆగండి.. మీకోసం ఒక చిన్న సర్ప్రైజ్ అంటూ పిలిచి ఆమెకు ఆ బాక్స్ ఇచ్చారు. – మరో హీరో కాంపౌండ్ లో వేణు 'ఎల్లమ్మ'..? అందులో కేక్ ఉంది. ఈ బహుమతిని తెరిచి.. మీరు కూడా కేక్ తినాలి అంటూ వారితో చెప్పింది. అలా వారితో కలిసి కేక్ తిని ఫోటోలకు ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోస్ సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో.." నా పుట్టినరోజుకు ఇంకా రెండు రోజులు సమయం ఉంది. కానీ అప్పుడే మీరు అందించిన ఈ సర్ప్రైజ్ మరిచిపోలేనిది" అంటూ పూజా హెగ్డే తెలిపింది.



# స్టైలిష్ అవుట్ ఫిట్ లో హుందాగా కనిపిస్తున్న సోనమ్



తరచూ అందరిలో స్పెషల్ గా ఉండాలి అనుకునే సోనమ్ కపూర్ మరొక్కసారి తన స్టైల్ ఐకానిక్ ఎలాంటిదో కర్వాచౌత్ రోజు నిరూపించుకుంది..

బాలీవుడ్ నటి సోనమ్ కపూర్ తన స్టైలిష్ లుక్ తో మరోసారి నెట్టింట హాట్ టాపిక్ గా నిలిచింది. తరచూ అందరిలో స్పెషల్ గా ఉండాలి అనుకునే సోనమ్ కపూర్ మరొక్కసారి తన స్టైల్ ఐకానిక్ ఎలాంటిదో కర్వాచౌత్ రోజు నిరూపించుకుంది.. బాలీవుడ్ లో ఫ్యాషన్ ని ఎప్పటికప్పుడు ఫాలో అయ్యే నటిగా ఇండస్ట్రీలో రాణిస్తున్న ఈ ముద్దుగుమ్మ.. తాజాగా కర్వాచౌత్ రోజు ఒక స్టైలిష్ బనారసీ శారీలో మెరిసింది.. రెడ్ కలర్ బనారసీ శారీలో ఉన్న సోనమ్ కపూర్ అందాలు ఎంతోమందిని ఆశ్చర్యపరుస్తున్నాయి.. కర్వాచౌత్ రోజు క్లాసిక్, మోడ్రన్ రెండు కలగలిపి ఉన్న శారీని సోనమ్ కపూర్ ధరించింది.. ఫయిర్ అండ్ లవ్లీ బ్యూటీ మూవీకి నోటీసులు.. అసలేం జరిగిందంటే? కర్వాచౌత్ రోజు సోనమ్ కపూర్ బనారసీ చీరను ఎంచుకోవడంతో చాలామంది ఆమెకి సంస్కృతి సాంప్రదాయాలపై, ఇండియన్ వస్త్రాలపై ఎలాంటి గౌరవం ఉందో తెలుసుకోవచ్చు అంటూ మాట్లాడుకుంటున్నారు.. సోనమ్ కపూర్ కట్టుకున్న ఈ బనారసీ శారీలో జరీవర్క్ తో పాటు అనేక రంగులు కలగలిపి ఉండడంతో ఈ చీర అద్భుతంగా కనిపిస్తోంది. అలాగే కర్వాచౌత్ కి ఈ చీర మరింత ఆకర్షణీయంగా మారింది. అయితే సోనమ్ కపూర్ సాంప్రదాయమైనటువంటి బనారసీ శారీని ఎంచుకున్నప్పటికీ ఈ చీరను ఎప్పటిలాగా కామన్ గా కట్టుకోకుండా కాస్త డిఫరెంట్ స్టైల్లో మోడరన్ స్టైల్ లో కట్టుకోవడంతో మరింత అందంగా కనిపిస్తోంది. %ూాశ్రీంశీ =ఘు౦% – ప్రధాని మోదీని కలిసిన చరణ్.. ఉపాసన స్పెషల్ గిఫ్ట్.. సేమ్ ఒక యువరాణి మాదిరిగా సోనమ్ కపూర్ చాలా హుందాగా కనిపిస్తోందని ఈ ఫోటోలు చూసిన చాలామంది ఆమె అభిమానులు కామెంట్లు పెడుతున్నారు.అయితే సోనమ్ కపూర్ ధరించిన ఈ మోడ్రన్ బెనారసీ డ్రెస్ ను రియా కపూర్ తన దుస్తుల బ్రాండ్ నుంచి ప్రత్యేకంగా పంపించినట్లు సోనం కపూర్ వెల్లడించింది. ముఖ్యంగా ఫెస్టివల్ లో భాగంగా లాంచ్ చేసిన కొత్త డిజైనర్ దుస్తులను సోనమ్ కపూర్ కోసం రియా కపూర్ పంపించడంతో ఆ దుస్తులను ఈమె ధరించి.. ఆ ఫోటోలను ఇన్స్టాగ్రామ్ లో పంచుకుంటూ రియా కపూర్ కి ధన్యవాదాలు తెలియజేసింది. %ూాశ్రీంశీ =ఘు౦% – మరో హీరో కాంపౌండ్ లో వేణు 'ఎల్లమ్మ'..? %ూాంజవతీఅంవఎవత్% ఈ స్టైలిష్ చీర మరింత ఆకర్షణీయంగా కనిపించడం కోసంతన చెవులకు చెవు పోగులు, చేతులకు చమ్కీ బ్యాంగిల్స్ తో స్టైల్ చేయడంతో ఇవి చీరకి మరింత అందాన్ని జత చేశాయి. స్టైలిష్ మేకప్ తో నేచురల్ గా కనిపించడంతో పాటు శారీ కి సెట్ అయ్యేలా హెయిర్ ను స్టైల్ కూడా చేసుకుంది.. అలా మొత్తంగా పండగ లుక్ ని ఫుల్ ఫిల్ చేసేసింది సోనమ్ కపూర్. ఆమె నిర్భయమైన ఫ్యాషన్ ఎంపికలు ఆమె ఆత్మ విశ్వాసాన్ని నిరూపిస్తాయి. సోనమ్ కపూర్ సహజమైన గ్లామర్ కి ఇలాంటి మోడ్రన్ ఫ్యాషన్ ఎంపికలు ఆమెని ఇండస్ట్రీలో మరింత గొప్పగా నిలబెడతాయని,సాంప్రదాయ భారతీయ దుస్తులను మోడ్రన్ గా ఎలా ధరించవచ్చో సోనమ్ కపూర్ ఎప్పటికప్పుడు నిరూపిస్తుంది అంటూ చాలామంది నెటిజన్స్ సోనమ్ కపూర్ ని మెచ్చుకుంటున్నారు. అంతేకాదు సోనమ్ కపూర్ ఈ ఫోటోలను తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేయడంతో చాలామంది ఆమె లుక్ కి ఫిదా అయిపోయామని,అందర్నీ మత్తులో ముంచేశారు అంటూ కామెంట్లు పెడుతున్నారు.



# కురుక్షేత్రం ప్రేక్షకులను మెప్పించిందా..?

మహావతార్ నరసింహ సినిమా సూపర్ హిట్ అవ్వడంతో యానిమేటెడ్ సినిమాలకు మరింత క్రేజ్ ఏర్పడింది. ఆల్రెడీ ఎప్పటి నుంచో బుల్లితెర మీద సీరియల్స్ గా రామాయణ, మహాభారత కథలతో వస్తున్నా సినిమాలుగా వాటి ప్రభావం ఇంకాస్త ఎక్కువ ఇంపాక్ట్ చూపిస్తుందని భావిస్తున్నారు. ముఖ్యంగా మహావతార్ నరసింహతో ఈ ప్రయత్నం గ్రాండ్ సక్సెస్ అయ్యింది. అలాంటి సినిమాలకు ఎన్నో దారిని చూపించింది. ఇప్పుడు అలాంటి యానిమేటెడ్ సీరీస్ గానే మహాభారతం నేపథ్యంతో కురుక్షేత్రం అనే వెబ్ సీరీస్ వచ్చింది. ఫెయిర్ అండ్ లవ్లీ బ్యూటీ మూవీకి నోటీసులు.. అసలేం జరిగిందంటే? కురుక్షేత్ర ఘట్టాలనే ప్రధానంగా.. నెట్ ఫ్లిక్స్ లో రిలీజైన ఈ సీరీస్ కురుక్షేత్ర ఘట్టాలనే ప్రధానంగా తీసుకుని తెరకెక్కించారు. కురుక్షేత్ర సీరీస్ ని 18 ఎపిసోడ్స్ గా డిజైన్ చేశారు. ఐతే ప్రస్తుతం నెట్ ఫ్లిక్స్ 9 ఎపిసోడ్స్ స్ట్రీమింగ్ అయ్యాయి. మిగతా ఎపిసోడ్స్ మళ్లీ ఈ నెల 24న రిలీజ్ చేస్తారని తెలుస్తుంది. ఈ సీరీస్ ని ఉజాన్ గంగూలీ డైరెక్ట్ చేశారు. ఇక కురుక్షేత్రం సీరీస్ కథ ఎక్కడ మొదలవుతుంది అంటే.. పాండవులు అరణ్యవాసం పూర్తి చేసినా సరే వాళ్లకి ఇవ్వాల్సిన రాజ్యభాగాన్ని కౌరవులు ఇవ్వరు. కనీసం ఐదుగురికి ఐదు ఊళ్లు పంచివ్వమన్నా ఇవ్వరు. దుర్యోధనుడి దురాశ వల్ల ఈ నిర్ణయం తీసుకుంటారు. ఐతే అప్పటికీ కృష్ణుడి మాట మేరకు పాండవులు ఓపికతో ఉంటారు. సంజయుడి రాయభారం కూడా విఫలమవుతుంది. కౌరవులు యుద్ధం కోరుతున్నారని పాండవులు గ్రహిస్తారు. వారు కూడా యుద్ధానికి సిద్ధమవుతారు. ఐతే కృష్ణుడు సాయం కోసం అటు దుర్యోధనుడు, ఇటు అర్జునుడు అడుగుతారు. ఇక తర్వాత కురుక్షేత్రం మొదలవుతుంది. అర్జునుడికి కృష్ణుడు ఎందుకు గీతోపదేశం చేశాడు..? యుద్ధంలో ఏం జరుగుతుంది..? ఎవరు ఏం చేశారన్నది కురుక్షేత్రం కథ. ప్రధాని మోదీని కలిసిన చరణ్.. ఉపాసన స్పెషల్ గిఫ్ట్.. యానిమేటెడ్ గా ఈ కథ చెప్పాలనుకోవడం పెద్ద సాహసమే.. మహాభారతాన్ని అందులో కురుక్షేత్ర కథను చెప్పడం అంత తేలికైన విషయం కాదు. యానిమేటెడ్ గా ఈ కథ చెప్పాలనుకోవడం పెద్ద సాహసమే. అయినా సరే సీరీస్ ని చాలా బాగా రూపొందించారు. యుద్ధం తో మొదలై మధ్యలో ఫ్లాష్ బ్యాక్ లతో ఆడియన్స్ ని ఎంగేజ్ చేశారు. 9 ఎపిసోడ్స్ గా వచ్చిన ఈ వెబ్ సీరీస్ ఎక్కడ పెద్దగా బోర్ కొట్టదు. అంతేకాదు టెక్నికల్ గా యానిమేటెడ్ సినిమానే అయినా మంచి విజువల్స్ తో మెప్పిస్తుంది. ప్రతి పాత్ర గుర్తు పెట్టుకునే విధంగా మణి డిజైనింగ్ తో చూపించారు. కురుక్షేత్ర యుద్ధంలో ఆ గ్రాండియర్ ని ఎక్కడ తగ్గించకుండా మంచి విజువల్ ట్రీట్ ఇచ్చారు. అక్కడక్కడ కాస్త స్లో అనిపించ్చడంతో పాటు హాలీవుడ్ సూపర్ హీరో మూవీస్ రిఫరెన్స్ లు తీసుకున్నట్టు అర్థమవుతుంది.

# తెలుగు హీరోలకు విజయ్ ఊరటనిస్తాడా?

ప్రతీ ఏడాది లాగానే వచ్చే ఏడాది సంక్రాంతికి కూడా పలు సినిమాలు రిలీజ్ కు రెడీ అయ్యాయి. ఈసారి తెలుగులో పోటీ కాస్త గట్టిగానే ఉండేట్టుంది. సినిమాలకు మంచి సీజన్ అంటే సంక్రాంతినే. విడి రోజుల్లో ఒక టికెట్ తెగితే, పండగ టైమ్ లో ఫ్యామిలీ టికెట్స్ మొత్తం తెగడంతో పండగ సీజన్ ను చాలా మంది దర్శకనిర్మాతలు టార్గెట్ చేస్తూ, తమ సినిమాలను రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తుంటారు. అందులో భాగంగానే ప్రతీ ఏడాది కొన్ని సినిమాలు సంక్రాంతికి రిలీజవుతూ తమ లక్ ను టెస్ట్ చేసుకుంటూ ఉంటాయి. ఈసారి సంక్రాంతికి భారీ పోటీ ప్రతీ ఏడాది లాగానే వచ్చే ఏడాది సంక్రాంతికి కూడా పలు సినిమాలు రిలీజ్ కు రెడీ అయ్యాయి. ఈసారి తెలుగులో పోటీ కాస్త గట్టిగానే ఉండేట్టుంది. అందులో భాగంగానే మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న మన శంకర వరప్రసాద్ గారు అందరి కంటే ముందుగా తమ సినిమాను సంక్రాంతికి రిలీజ్ చేస్తున్నామని అనౌన్స్ చేశారు. ఫయిర్ అండ్ లవ్లీ బ్యూటీ మూవీకి నోటీసులు.. అసలేం జరిగిందంటే? పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న రాజా సాబ్ కూడా డిసెంబర్ నుంచి వాయిదా పడి సంక్రాంతికే రిలీజ్ కానుంది. వీటితో పాటూ రవితేజ– కిషోర్ తిరుమల సినిమా, నవీన్ పోలిశెట్టి అనగనగా ఒక రాజు కూడా పండగకే షెడ్యూల్ అయి ఉన్నాయి. ఇప్పటికే నాలుగు సినిమాలు పండగ రేసులో నిలవగా, తాజాగా శర్వానంద్ నటిస్తున్న నారీ నారీ నడుమ మురారి కూడా పండగకే వస్తుందని అంటున్నారు. జనవరి 9న రావాల్సిన జన నాయగన్ అవి కాకుండా దళపతి విజయ్ ఆఖరి సినిమాగా తెరకెక్కుతున్న జన నాయగన్ కూడా పండగ బరిలోనే రిలీజ్ కానుందని మేకర్స్ అనౌన్స్ చేశారు. కానీ ఇప్పుడు జన నాయగన్ మూవీ పండగ రేసు నుంచి తప్పుకుంటున్నట్టు తెలుస్తోంది. జన నాయగన్ జనవరి 9న రిలీజ్ కావాల్సింది కానీ ఇప్పుడు అది రావడం లేదంటున్నారు. రీసెంట్ గా తమిళనాడులో విజయ్ రాజకీయ సభలో జరిగిన తొక్కిసలాట కారణంగా సినిమా రిలీజ్ కు ఇది సరైన టైమ్ కాదని భావించి విజయ్ ఆ మూవీని పండగ బరి నుంచి తప్పించారంటున్నారు. ఒకవేళ ఇదే నిజమైతే మిగిలిన సినిమాలకు పోటీ పరంగా కాస్త ఊరట లభించే అవకాశముంది. విజయ్ తమిళ హీరోనే అయినప్పటికీ అతనికి తెలుగు రాష్ట్రాల్లో కూడా మంచి మార్కెట్ ఉన్న నేపథ్యంలో విజయ్ పండగ బరి నుంచి తప్పుకుంటే ఇక్కడి సినిమాలకు థియేటర్ల పరంగా మరియు పోటీ పరంగా ప్లస్ అయ్యే ఛాన్సుంది. చూడాలి మరి జన నాయగన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.



Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559